



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 30 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 314 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల




• 2లో

# తెల్ల రేషన్‌కార్డు లేకున్నా ఆరోగ్యశ్రీ

అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు
ఆరోగ్యశ్రీతో వాటి అనుసంధానం
ఆరోగ్య శ్రీ బిల్లుల చెల్లింపులు వేగవంతం
వైద్య కళాశాలల వద్దే నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీలు
బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తి సేవలపై దృష్టి
వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్, జనవరి 29 (అక్షరం న్యూస్)**

ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్‌కార్డు తప్పనిసరి అనే నిబంధనను సడలించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అదేవిధంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులను అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డుకు ఒక విశిష్ట సంఖ్యను కేటాయించాలని, దీని వల్ల అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్డులతో ఆరోగ్యశ్రీ సేవలను అనుసంధానించాలని సూచించారు. సోమవారం ఆయన సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ కార్డుకోసం తెల్ల రేషన్‌కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోందని అభిప్రాయపడ్డారు. "వైద్య కళాశాల ఉన్న చోటనర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలి. అందుకోసం ఓ సంయుక్త విధానాన్ని తీసుకురావాలి. వైద్య కళాశాలల్లో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగాలి. వరంగల్, ఎల్బీనగర్, సనత్‌నగర్,

మిగతా 2లో..



## మీతో మీరే పోటీపడండి..

# ఇతరులతో కాదు

### విద్యార్థులకు ప్రధాని మోదీ సలహా




న్యూఢిల్లీ: భారత భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యార్థులే అని ప్రధాని మోదీ అన్నారు. మన విద్యార్థులే మన భవిష్యత్తును నిర్దేశిస్తారన్నారు. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలోని భారత్ మండపంలో ఇవాళ జరిగిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొనడం తనకు కూడా ఓ పరీక్ష లాంటిందన్నారు. పరీక్షలకు సమయం ఆసన్నమైవుతున్న నేపథ్యంలో ఆ అంశంపై ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని రీతిలో విద్యార్థులు చాలా ఇన్నోవేటివ్‌గా మారినట్లు పేర్కొన్నారు.

పోటీలు, సవాళ్లు జీవితంలో ప్రేరణగా నిలుస్తాయని, కానీ పోటీ ఎప్పుడూ ఆరోగ్యకరంగా ఉండాలని ప్రధాని అన్నారు. మీ పిల్లవాడిని మరో పిల్లవాడితో పోల్చవద్దు అని, ఎందుకంటే అది వాళ్ల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థులు తమతో తాము పోటీపడాలని, ఇతరులతో కాదు అని ప్రధాని తెలిపారు. పిల్లల రిపోర్టు కార్డును తమ విజిటింగ్ కార్డుగా కొందరు

## గాలిలోనే పేలిపోయిన బుల్లి విమానం.

### ఏడుగురి దుర్మరణం..!



• 2లో

## ఇక ఇండియా కూటమి కుక్కలు చింపిన విస్తరే

### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



• 2లో

## బడ్జెట్‌పై బల్దియా కసరత్తు



• 2లో

# తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం..

## ఎంపీ బరిలో సోనియా గాంధీ..!

రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వేళ కాంగ్రెస్ కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తోంది. తెలంగాణ నుంచి సోనియా గాంధీకి రాజ్యసభ సీటు ప్రపోజల్ పెట్టబోతోంది. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సోనియా విముఖత చూపిస్తే రాజ్యసభ సీటు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఖాళీ కాబోతున్న మూడు రాజ్యసభ స్థానాల్లో.. కాంగ్రెస్ కు రెండు, బీఆర్‌ఎస్ కు ఒక స్థానం వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ కు వచ్చే రెండు స్థానాల్లో ఏఐసీసీకి ఒకటి, రాష్ట్ర నేతలకు మరో స్థానం ఇచ్చే అవకాశం ఉంది.ఏఐసీసీ కోటాలో సోనియా గాంధీకి తెలంగాణ నుంచి రాజ్యసభ సీటు ఇవ్వాలని భావిస్తున్నారు. రెండో సీటు కోసం భారీగా ఆశావహులు ప్రయత్నిస్తున్నారు. చిన్నారెడ్డి, రేణుకా చౌదరి, వంశీ చందర్ రెడ్డి పేర్లు రేసులో ఉన్నాయి. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలనే యోచనలో కాంగ్రెస్ ఉంది. ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు. రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల పేర్లపై కాంగ్రెస్ లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని తెలంగాణ దేవతలాగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలో కచ్చితంగా తెలంగాణ నుంచి సోనియాగాంధీకి ప్రాతినిధ్యం ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.అందులో భాగంగానే ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయించాలని ఇప్పటికే పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో కూడా ఏకగ్రీవ తీర్మానం చేశారు. అయితే, ఆరోగ్య పరిస్థితుల కారణంగా ఒకవేళ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేకపోతే కనుక.. కచ్చితంగా రాజ్యసభ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరును తెలంగాణ నుంచి ప్రతిపాదించాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.



## అదానీ, అంబానీలకు

# దేశ సంపద!

-కొద్దిమందికి పంచేందుకు స్వాతంత్ర్యం రాలేదు
-రాముడి పేరిట రాజకీయాలు మానుకోవాలి
-మతం పేరిట అలజడి సృష్టిస్తే ఊరుకోం: భట్టి

2లో..




# నిండు జీవితాలు పల్టీ!

డివైడర్‌ను ఢీకొని ఆవలివైపు పడ్డ కారు..
పల్టీకొట్టిన ఆ కారును ఢీకొన్న లారీ
కారు నుజ్జునుజ్జు.. ఆరుగురి దుర్మరణం
మృతుల్లో ఇద్దరు చిన్నారులు..
మిర్యాలగూడలో ఘోరం
దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా ఘటన

**మిర్యాలగూడ జనవరి 29 (అక్షరం న్యూస్)**

ఎంత ఘోర రోడ్డు ప్రమాదమో!? జరిగిన తీరు స్ఫురణకొస్తే ఒళ్లంతా గగుర్పాటు.. మనసంతా బాధతో కకావికలం!! రోడ్డుపై దూసుకెళుతున్న కారొకటి.. ఎదురుగా వెళుతున్న లారీని ఓవర్‌టేక్ చేసేయత్నంలో డివైడర్‌ను ఢీకొట్టి ఆవలివైపు పల్టీకొట్టింది. ఆవైపున వెళుతున్న లారీ, ఆ పాల్టీకొట్టిన కారును ఢీకొట్టింది. ఇంత బీభత్సమైన ప్రమాదంలో కారు లోపల ఉన్నవారిలో ఎవరు గనక ప్రాణాలతో

మిగతా 2లో..




# వంద స్పీడుతో దూసుకొస్తాం

-సర్వీసింగ్ తర్వాత కారుది మళ్లీ రాకెట్ వేగం
-1న ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం
-తెలంగాణ కోసం కొట్లాడేది బీఆర్‌ఎస్సే
-చేవెళ్ల, పరిగి నియోజకవర్గాల కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 29 (అక్షరం న్యూస్)**

'కారు వంద స్పీడుతో మళ్లీ దూసుకొస్తుంది. కేసీఆర్ 2001లో పార్టీ పెట్టి 14 ఏండ్ల పాటు ఉద్యమాన్ని 100 కిలోమీటర్ల స్పీడుతో నడిపారు. 2014లో అధికారం చేపట్టి పదేండ్ల పాటు 100 కిలోమీటర్ల స్పీడుతో పోనిచ్చారు. 24 ఏండ్ల పాటు పార్టీని రయ్‌మని ఉరికించారు. సర్వీసింగ్ తర్వాత అంతే వేగంతో దూసుకొస్తాం' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. 119 సీట్లలో

మిగతా 2లో..



# తెల్ల రేషన్‌కార్డు లేకున్నా ఆరోగ్యశ్రీ

అల్వాల్‌లోని టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి. వైద్యుల కొరత లేకుండా మెడికల్ కాలేజీలను ఆస్పత్రులకు అనుసంధానంగా ఉండేలా చూడాలి" అని అధికారులను ఆదేశించారు. కొడంగల్‌లో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు పరిశీలన జరపాలని సూచించారు. "బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. ఎయిమ్స్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. దీనివల్ల ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపై భారం తగ్గుతుంది. ఎయిమ్స్‌పై పూర్తిస్థాయి నివేదికను తయారు చేయాలి. ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యసేవల కోసం అవసరమైతే నేనే స్వయంగా కేంద్రమంత్రిని కలిసి వివరిస్తానను" అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేకుండా.. ప్రాంతాల వారీగా ఎక్కడికక్కడ వైద్య సదుపాయాలను కల్పించాలన్నారు.

**ఉస్మానియా ఆస్పత్రి విస్తరణలో సమస్యలు**

ఈ సమీక్ష సందర్భంగా అధికారులు ఉస్మానియా ఆస్పత్రి విస్తరణలో సమస్యలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఉస్మానియా ఆస్పత్రి ఉన్న భవనం వారసత్వ కట్టడం కావడం వల్ల కోర్టులో కేసు కొనసాగుతోందని వివరించారు. దీనికి ముఖ్యమంత్రి స్పందిస్తూ.. న్యాయస్థానం సూచనల ప్రకారం నిర్ణయం తీసుకుందామన్నారు. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో హౌస్‌కీపింగ్ నిర్వహణ బాధ్యతను పెద్ద ఫార్మా కంపెనీలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి(సీఎసఆర్) కింద అప్పగించాలన్నారు. సీఎసఆర్ నిధులతో హౌస్‌కీపింగ్ సేవలను మెరుగుపరచాలని సూచించారు. ఉస్మానియా లేదా గాంధీ ఆస్పత్రిలో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రారంభించాలని ఆదేశించారు.

**జీతాలు.. ఆరోగ్యశ్రీ బిల్లులపై..**

జూనియర్ డాక్టర్లు, ఆశా వర్కర్లు, స్టాఫ్ నర్సుల జీతాలను ప్రతినెలా క్రమం తప్పకుండా అందించేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 108, 102 సేవల పనితీరుపై ఆరా తీశారు. వీటిద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వాస్పత్రులకు ప్రతినెలా 15వ తేదీలోగా ఆరోగ్యశ్రీ బిల్లులను విధిగా విడుదల చేయాలని సూచించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా వున్న బోధనాస్పత్రులు, ప్రభుత్వ ఆస్పత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.270 కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల ఆరోగ్యశ్రీ బిల్లులను ప్రతీ మూడు నెలలకోసారి విడుదల చేసేలా ఒప్పందం కుదుర్చుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

**రేపు స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు**

ప్రభుత్వం కొత్తగా నియమించిన స్టాఫ్ నర్సులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నారు. ఈ కార్యక్రమం బుధవారం ఎల్‌బీ స్టేడియంలో జరగనుంది. ఆ ఏర్పాట్లను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఇతర ఉన్నతాధికారులు సోమవారం పరిశీలించారు.

# వంద స్పీడుతో దూసుకొస్తాం

39 సీట్లు సాధించి బలమైన ప్రతిపక్షంగా ఉన్నామని చెప్పారు. సోమవారం చేవెళ్ల, పరిగి అసెంబ్లీ నియోజకవర్గాల విస్తృత స్థాయి సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ కోసం కొట్లాడేది, పార్లమెంట్‌లో గళం విప్పేది బీఆర్ఎస్ పార్టీనేనని స్పష్టం చేశారు. దూదూబసవన్నలను పార్లమెంట్‌కు పంపితే తెలంగాణకు ఎలాంటి లాభం ఉండదని తెలిపారు.

**ప్రజలు బాధపడుతున్నరు**

కాంగ్రెస్ గెలిచిన తెల్లారి నుంచి ప్రజలు బాధపడుతున్నారని, దొంగమాటలు నమ్మి కేసీఆర్‌ను పోగొట్టుకున్నామని చెప్తున్నారని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుతం వచ్చిన మార్పు ఏమిటని అడిగితే, పొద్దున పదింటికి పోయి సాయంత్రం 5 గంటలకు కరెంట్ వచ్చిందని కృష్ణారెడ్డి అనే తమ్ముడు చెప్పాడని తెలిపారు. పదేండ్లలో మొదటిసారి మోటర్ కాలిపోయిందని సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మీటింగ్‌లో ఓ తమ్ముడు చెప్పినట్టు వివరించారు. కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదన్న కేసీఆర్ మాటలను కాంగ్రెస్ సర్కార్ నిజం చేస్తున్నదని, మార్పు కావాలని అన్నోళ్లు, ఇప్పుడు నెత్తినోరు కొట్టుకుంటున్నారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఆరున్నర లక్షలమంది ఆటోడ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు.

**హామీలపై బరాబర్ నిలదీస్తం**

అబద్ధాలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి అక్కడ కూడా పచ్చి అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్‌రెడ్డి చెప్పిన రూ.2 లక్షల రుణమాఫీ, కల్యాణమస్తు కింద ఇస్తామన్న రూ.లక్ష, తులం బంగారం ఎక్కడ? అని కాంగ్రెస్ సర్కారును సూటిగా ప్రశ్నించారు. ఆ పార్టీ ఇచ్చింది 6 గ్యారెంటీలు కాదని, 420 హామీలు అని వెల్లడించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే బరాబర్ నిలదీస్తామని స్పష్టం చేశారు. లంకె బిందెలు ఉన్నాయని వస్తే, ఖాళీ బిందెలు కనిపిస్తున్నాయన్న రేవంత్ వ్యాఖ్యలపై స్పం దిస్తూ.. కనీసం మంత్రిగా పనిచేయనోడిని సీఎంని చేస్తే ఇట్లనే ఉంటుందని ఎద్దేవా చేశా రు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామన్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వేటు వేసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 'కేసీఆర్ రూ.లక్ష రుణమాఫీ చేసిండు, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నేను మొదటి సంతకం రూ.2 లక్షల రుణమాఫీ మీద చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పిండు. డిసెంబర్ 9 పో యింది, జనవరి 9 పోయింది, ఫిబ్రవరి 9 వ స్తున్నది. చిల్లర నాణేల కోసం వంద నోటును పోగొట్టుకున్నామని ప్రజలు బాధ పడుతున్నా రు' అని వివరించారు. కాంగ్రెస్ ప్రతి రక్తపు బొట్టులో మోసమే ఉన్నదని మండిపడ్డారు. అటు రామమందిరం పేరు చెప్పుకొని ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట ఆలయాన్ని నిర్మించిందని, ఏనాడూ ఆలయం పేరు చెప్పి లబ్ధి పొందే ప్రయత్నం చేయలేదని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉన్నదని విమర్శించారు.

**కేసీఆర్ ప్రభుత్వంలో సీజన్‌కు ముందే రైతుబంధు**

కేసీఆర్ ప్రభుత్వంలో సీజన్‌కు ముందే వారం రోజుల్లో రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయ్యేవని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రణాళిక, పద్ధతి, వ్యూహంతో రూ.7,500 కోట్లను నాట్లు వేసే సమయానికి కమిట్‌మెంటుతో అందజేశారని వెల్లడించారు. ఇక, గత పదేండ్లలో పార్టీ, కార్యకర్తల మధ్య సమన్వయం లోపించింది వాస్తవమేనని కేటీఆర్ తెలిపారు. ఇక ముందు అలా జరగకుండా చూస్తామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. వ్యక్తిగత విభేదాలు పక్కనబెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వరుసగా ఎన్నికలు ఉన్నందున ఇప్పుడే గట్టిగా పునాది వేసుకోవాలని సూచించారు. పరిగిలో వంద కిలోమీటర్ల స్పీడ్ కారు గుర్తు మీద నొక్కితే ఎంపీగా మళ్లీ రంజిత్‌రెడ్డి గెలవాలని పిలుపునిచ్చారు. సమావేశాల్లో మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, ఆనంద్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, షాబాద్ జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కమాండర్ కేసీఆర్ వస్తున్నరు**

ఫిబ్రవరి 1న కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారు. బడ్జెట్ సెషన్‌కు కూడా హాజరవుతారు. బీఆర్ఎస్ అభ్యర్థుల తరఫున పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం చేస్తారు. కేసీఆర్ వచ్చే నాటికి కాంగ్రెస్ వంద రోజుల గడువు కూడా పూర్తవుతుంది. అసెంబ్లీలో కేసీఆర్ సైనికులు మాట్లాడితేనే కాంగ్రెసోళ్లు తట్టుకోలేకపోయారు. ఇక కమాండర్ కేసీఆర్ వస్తే ఎట్లుంటదో ఆలోచించండి.

## నిండు జీవితాలు పల్టీ!

మిగులుతారు? కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి ఆరుగురూ మృత్యువాతపడ్డారు. మృతుల్లో ఇద్దరు పదేళ్లలోపు చిన్నారులుండటం మరీ విషాదం. ఆదివారం అర్ధరాత్రి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వద్ద ఈ రోడ్డు ప్రమాదం సంభవించింది. మృతులంతా రెండు కుటుంబాలకు చెందిన వారు. దైవదర్శనం చేసుకొని మరికొద్ది నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనగా రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి ఆరుగురూ తిరిగిరానిలోకాలకు వెళ్లడంతో బంధువులు కంటికీమంటికీ ధారగా రోదిస్తున్నారు. నుజ్జునుజ్జయిన కారు.. ఛిద్రమైన మృతదేహాలు.. రోడ్డుపై నెత్తుటి మరకలతో ప్రమాదస్థలి బీభత్సంగా మారింది. డీఎస్పీ వెంకటగిరి వెల్లడించిన వివరాల ప్రకారం... మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామానికి చెందిన చెరుపల్లి మహేశ్, ఆయన కుటుంబసభ్యులు, ఆయన తోడల్లుడు బొమ్మ మచ్చేందర్, ఆయన కుటుంబసభ్యులు, మహేశ్ మరో ఇద్దరు స్నేహితుల కుటుంబసభ్యులు రెండు వేర్వేరు కార్లలో ఈనెల 26న మిర్యాలగూడ నుంచి ఆధ్యాత్మిక, విహార యాత్రకు బయలుదేరారు. ఏపీ రాష్ట్రంలోని పెనుగంచిప్రోలు, విజయవాడ, మోపిదేవి, కోటప్పకొండ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. మచిలీపట్నం బీచ్‌లో కాసేపు సరదాగా గడిపి.. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు తిరుగు ప్రయాణమయ్యారు. అద్దంకి–నార్కట్‌పల్లి మధ్యలో దామరచర్ల మండలం కొండ్రపోలు వద్ద దాబాలో భోజనం చేశారు. అనంతరం అక్కడి నుంచి అంతా బయలుదేరారు. నందిపాడులోని మహేశ్ ఇంటికి మరికొద్దిసేపట్లో చేరుకుంటారనగా ఘోరం జరిగింది. మిర్యాలగూడలోని కృష్ణమాసన కాలనీ వద్ద అద్దంకి– నార్కట్‌పల్లి రోడ్డుపై మహేశ్, మఛ్చేందర్ కుటుంబసభ్యులు ప్రయాణిస్తున్న కారు ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. రోడ్డుపై ముందుగా వెళ్తున్న ఓ లారీని మహేశ్ ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఆ వేగంలోనే డివైడర్‌ను దాటుకొని పల్టీకొట్టింది. అదే సమయంలో మిర్యాలగూడ నుంచి ఏపీ రాష్ట్రం గుంటూరు వైపు వెళ్తున్న పొట్టులారీ, కారును వేగంగా ఢీకొట్టి సుమారు 50 అడుగుల దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న మహేశ్ (32), ఆయన భార్య జ్యోతి (30) కుమార్తె రిషిత(6), యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గొల్నేపల్లి గ్రామానికి చెందిన ఆయన తోడల్లుడు మచ్చేందర్ (29), కుమారుడు లియాన్స్ (2)తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న మచ్చేందర్ భార్య మాధవి (24)ని స్థానికుల సాయంతో పోలీసులు తొలుత ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ సోమవారం ఉదయం మాధవి కూడా మృతిచెందింది. దైవదర్శనం కోసం వెళ్లిన రెండు కుటుంబాలు విగతజీవులుగా మారడాన్ని స్థానికులు, బంధువులు జీర్ణించుకోలేకపోతున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను స్వస్థలాలకు తరలించగా, రెండు గ్రామాల్లో విషాదం నెలకొంది.

## ఇక ఇండియా కూటమి కుక్కలు చింపిన విస్తరే

**కరీంనగర్, జనవరి 29 (అక్షరం న్యూస్)**

ఇండియా కూటమి ఇక కుక్కలు చింపిన విస్తరేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ వ్యాఖ్యానించారు.. అతుకుల బొంతగా ఏర్పడిన ఈ కూటమి మనుగడ అసాధ్యమని అన్నారు..కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సోలార్ పవర్ ప్లాంట్ ను నేడు ఆయన పరిశీలించారు. చర్లపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జెడియు బిజెపిలోకి వచ్చేసిందని , ఆప్ , తృణమూల్ ఒంటరిగానే పోటీ చేస్తున్నాయని, ఇక డిఎంకె సైతం పక్క చూపులు చూస్తున్నదని, సమాజ్ వాది పార్టీ సైతం కాంగ్రెస్ కు హ్యాండిచ్చిదని అన్నారు.. వచ్చే ఎన్నికలలో దేశ వ్యాప్తంగా 350 లోక్ సభ స్థానాలు,తెలంగాణాలో 10 స్థానాలు గెలుచుకోవడం ఖాయమన్నారు..

ఇక పదవీకాలం ముగుస్తున్న సర్పంచులకి కొట్ల రూపాయల అప్పులు ఉన్నవని, కేంద్రం నేరుగా సర్పంచులకి డబ్బులు ఇస్తే గత ముఖ్యమంత్రి నిధులని దారి మళ్లించారని ఆరోపించారు. కేటీఆర్, కేసీఆర్, గత ప్రభుత్వం సర్పంచ్ లకి ఒక్క రూపాయి ఇవ్వలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి సర్పంచ్ ల గురించి మాట్లాడే అర్హత లేదని కీలక వ్యాఖ్యలు చేశారు.నిధులు మళ్లించిన గత ముఖ్యమంత్రి కెసిఅర్ పై కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాన్ని నమ్మి సర్పంచ్ లు పనులు చేస్తే.. బిల్లుల రికార్డులు చేయలేదని, బిల్లులు రాక సర్పంచులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సర్పంచ్ ల మెడమీద కత్తి పెట్టి అధికారులు పనులు చేపించారన్నారు. ఏకగ్రీవ పంచాయితీ లకు ఇస్తామన్న నిధులు ఇవ్వకుండా సర్పంచులని, గ్రామాల ప్రజల్ని మోసం చేసింది బీఆర్ఎస్ అంటూ నిప్పులు చెరిగారు. సర్పంచులని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సర్పంచ్ లు చేసే పోరాటానికి బిజెపి పార్టీ మద్దతు ఇస్తామని వెల్లడించారు. వారిది న్యాయమైన పోరాటం అన్నారు.

కరీంనగర్ లో బీఆర్ఎస్ కి అభ్యర్థికి లేక పక్క జిల్లా నుండి తీసుకువచ్చి పోటి చేపిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కే సీఎం అవుతానని నమ్మకం లేదని, త్వరలో ఎలా సీఎం అవుతాడో కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. తాగి ప్రభుత్వాన్ని నడిపినందుకే కారు షెడ్డు కి పోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక ఆ కారు షెడ్డు నుంచి బయటకు వచ్చే అవకాశాలు లేవన్నారు..

## జేఈఈ జటిలం గణితం కఠినం

### ముప్పుతిప్పలు పెట్టిన ఫిజిక్స్ పేపర్
### తొలగించిన సిలబస్ నుంచి ప్రశ్నలు
### పరీక్షలో ఇబ్బందిపడిన జేఈఈ అభ్యర్థులు

**హైదరాబాద్, జనవరి 29 (అక్షరం న్యూస్)**

జేఈఈ మెయిన్ పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అభ్యర్థులతో ఆడుకుంటున్నది. సోమవారం షిఫ్ట్–1 పరీక్ష పేపర్‌లో గణితం, ఫిజిక్స్ ప్రశ్నలను కఠినంగా ఇచ్చారు. న్యూమరికల్ వ్యాల్యూ ప్రశ్నలు కఠినంగా, పెద్దవిగా ఉండటంతో సమాధానాలు రాయడంలో విద్యార్థులు అవస్థలు పడాల్సి వచ్చింది. కెమిస్ట్రీ ప్రశ్నలు సులభంగానే ఇచ్చినా, అధికంగా ఎన్సీఈఆర్టీ సిలబస్ నుంచే ఇవ్వడం గమనార్హం. మొదటి షిఫ్టుకు హాజరైన వారు 300 మార్కులు సాధించడం కష్టమని, ప్రతిభావంతులు 290 –280 మార్కులలోపే సాధించే అవకాశాలున్నట్టు శ్రీచైతన్య ఐఐటీ ఆలిండియా కో ఆర్డినేటర్ ఉమాశంకర్ అంచనా వేశారు. ఇక మధ్యాహ్నం నిర్వహించిన షిఫ్ట్–2 పరీక్ష పేపర్ సులభంగా ఉన్నట్టు తెలిపారు. ఈ పేపర్‌లో గణితం ప్రశ్నలు పొడవుగా ఉన్నా విద్యార్థులు తేలిగ్గానే ఆన్సర్లు చేశారని విశ్లేషించారు. షిఫ్ట్–2కు హాజరైన వారు 300 మార్కులు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు.

**ఎన్టీఏ నిర్వాకం.. అభ్యర్థుల అయోమయం**

జేఈఈ మెయిన్ పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పొరపాట్ల మీద పొరపాట్లు చేస్తున్నది. ఈ సంస్థ నిర్వాకంతో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. జేఈఈ మెయిన్–1 పరీక్ష పేపర్‌లో తొలగించిన సిలబస్ నుంచి ప్రశ్నలిస్తున్నారు. తొలగించిన సిలబస్ నుంచి సోమవారం కెమిస్ట్రీలో ఒక ప్రశ్న రాగా, 27న ఫిజిక్స్‌లో ఎక్స్‌పరిమెంటల్ ఫిజిక్స్ నుంచి ఒక ప్రశ్న అడిగారు. సోమవారం షిఫ్ట్–1లో జరిగిన ఫిజిక్స్ పేపర్‌లో ఒక ప్రశ్నకు ఇచ్చిన నాలుగు ఆప్షన్లలో సమాధానాలు ఇవ్వనేలేదు. దీంతో అభ్యర్థులు అయోమయంలో పడ్డారు.



## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, జనవరి 29 (అక్షరం న్యూస్)**

రాజ్యసభ స్థానాలకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది సభ్యుల ఎంపికకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 15వ తేదీన నామినేషన్లకు దాఖలు చేయాల్సి ఉంటుంది. నామినేషన్ల పరిశీలనకు ఫిబ్రవరి 16వ తేదీగా నిర్ణయించారు. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ జరగనుంది. తెలంగాణలో మూడు, ఏపీలో మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

## అదానీ, అంబానీలకు దేశ సంపద!

**హైదరాబాద్, జనవరి 29 (అక్షరం న్యూస్)**

దేశ సంపదను అదానీ, అంబానీలకు ధారాదత్తం చేస్తున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాదయాత్ర చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. కొన్ని కార్పొరేట్ శక్తులు పాదయాత్రను అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. దేశంలో ఆర్థిక అసమానతలు పోగొట్టి, లౌకికవాదాన్ని కాపాడడమే లక్ష్యంగా రాహుల్ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రను కాంగ్రెస్ శ్రేణులు గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సోమవారం సికింద్రాబాద్, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని, రాష్ట్రంలో బీసీ జనగణన చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని తెలిపారు. దేశ సంపదను అందరికీ సమానంగా పంచేందుకు బీసీ జనగణన జరగాలని రాహుల్ భావిస్తున్నారని పేర్కొన్నారు. రాముడి పేరిట రాజకీయాలు చేస్తున్న బీజేపీ మతం పేరిట అలజడి సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్నదని దుయ్యబట్టారు. వారి కుయుక్తులు, ఆటలను కాంగ్రెస్ సాగనివ్వదనీ తేల్చిచెప్పారు. రాముడిపై రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. అన్ని వర్గాలు, అన్ని మతాల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు హైదరాబాద్‌లో స్వేచ్ఛగా, స్వతంత్రంగా బతవచ్చనే నమ్మకాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభివృద్ధి చేసిన హైదరాబాద్‌లోని విలువైన భూములను బీఆర్ఎస్ పాలకులు కొల్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటేస్తే, బీఆర్ఎస్ ఢిల్లీకి వెళ్లి బీజేపీ తెచ్చిన చట్టాలకు మద్దతుగా పార్లమెంట్‌లో ఓటేసేందని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టేనని స్పష్టం చేశారు. ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు, నల్లధనం వెలికితీస్తామని చెప్పిన బీజేపీ గత పదేండ్లలో చేసినదేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు భట్టి పిలుపునిచ్చారు

## బడ్జెట్‌పై బల్దియా కసరత్తు

**హైదరాబాద్, జనవరి 29 (అక్షరం న్యూస్)**

బడ్జెట్ ముసాయిదాపై జీహెచ్ఎంసీ కసరత్తు ముమ్మరం చేసింది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి రెండు కేటగిరీల బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందిస్తున్నది. జీహెచ్ఎంసీ నిధులకే చెందిన బడ్జెట్‌ను 'ఏ' కేటగిరీగా, ఇతర సంస్థల నుంచి అందే నిధులను 'బీ'గా చూపనున్నది. 2023–24 సంవత్సరానికి బడ్జెట్ రూ. 6,224 కోట్లుగా చూపగా..వచ్చే బడ్జెట్ కూడా దాదాపు రూ.6500కోట్ల మేర ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. రెవెన్యూ ఆదాయం, ఖర్చులు, సర్‌ప్లస్ రెవెన్యూ, ప్రాపర్టీ ట్యాక్స్ ద్వారా రాబడి, పట్టణ ప్రగతి, టౌన్‌ప్లానింగ్ ద్వారా వచ్చే ఆదాయం, అప్పులు, ఇతర ఆదాయం తదితర అంశాలపై పరిగణనలోకి తీసుకొని బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారు.

ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బల్దియాకు కేటాయించాల్సిన నిధులపై సోమవారం పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ కమిషనర్ రోనాల్డ్‌రాస్ నుంచి వివరాలు అడిగి తెలుసున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితిని వివరించారు. ఎస్ఆర్‌డీపీ, ఎస్ఎన్‌డీపీ రెండో దశ అధిక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిసింది

## మీతో మీరే పోటీపడండి.. ఇతరులతో కాదు

తల్లితండ్రులు భావిస్తారని, ఇది సరైన విధానం కాదన్నారు. విద్యాబోధనను టీచర్లు కేవలం ఉద్యోగంగా భావించకూడదని, విద్యార్థుల జీవితాలను మలిచే లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఇటీవల భారత మండపంలో జరిగిన జీ20 సదస్సులో దేశాధినేతలు రెండు రోజుల పాటు ప్రపంచ శ్రేయస్సు కోసం ప్రణాళికలు వేశారని, ఇప్పుడు మీరు ఆ వేదికపై కూర్చుని భారత భవిష్యత్తు గురించి చర్చిస్తున్నారని ప్రధాని మోదీ విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. చాలా తెలివైన, కష్టపడే వ్యక్తులను మిత్రులుగా చేసుకోవాలని, అలాంటి ఫ్రెండ్స్‌తో ప్రేరణ పొందాలన్నారు. కెరీర్ విషయంలో చాలా గట్టి నిర్ణయం తీసుకోవాలని, అప్పుడు ఎటువంటి గందరగోళం ఉండదన్నారు.

విద్యార్థులు ఎక్కువగా వత్తిడికి లోను కావొద్దు అని, ఎందుకంటే అది వారి సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని, అతిగా దేన్ని సాగదీయరాదు అని, ఏ విధానంలోనైనా క్రమ పద్ధతిలో పురోగతి సాధించాలని విద్యార్థులతో ప్రధాని మోదీ పేర్కొన్నారు. పేరెంట్స్, టీచర్లు, బంధువులు ఎవరు కూడా విద్యార్థులపై పదేపదే నెగటివ్ పోలికలు చేయకూడదని, ఎందుకంటే అది ఆ విద్యార్థి మానసిక స్థితిపై ప్రభావం చూపుతుందన్నారు. ఆ పోలికల వల్ల మంచి కన్నా చెడు ఎక్కువగా జరుగుతుందన్నారు. విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీయకుండా చాలా సున్నిత విధానంలో సంభాషణలు చేయాలన్నారు. టీచర్లు, విద్యార్థుల మధ్య బంధం ఎలా ఉండాలంటే, ఇది కేవలం సబ్జెక్ట్ సంబంధిత రిలేషన్ మాత్రమే కాదు అని, అంతకన్నా ఎక్కువే అన్న భావన విద్యార్థుల్లో రావాలన్నారు. టీచర్లు, స్టూడెంట్ల మధ్య రిలేషన్ చాలా గాఢంగా ఉండాలన్న అభిప్రాయాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. తమలో ఉన్న వత్తిళ్లు, సమస్యలు, అభద్రతా అంశాలను విద్యార్థులు చాలా ధైర్యంగా టీచర్లతో చర్చించే రీతిలో వారి మధ్య రిలేషన్ ఉండాలన్నారు. విద్యార్థుల సమస్యలను విని వాళ్ల బాధలను టీచర్లు తీర్చితే అప్పుడు ఆ విద్యార్థులు చాలా ఎదుగుతారని ప్రధాని తెలిపారు. ఈసారి పరీక్షా పే చర్చా కార్యక్రమానికి ప్రతి రాష్ట్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులను, ఓ టీచర్‌ను ఆహ్వానించారు. కలా ఉత్సవ్ విజేతలను కూడా ఆహ్వానించారు. MyGov పోర్టల్ ద్వారా సుమారు 2.26 కోట్ల మంది విద్యార్థులు ఈ కార్యక్రమం కోసం రిజిస్టర్ చేసుకున్నారు.

## గాలిలోనే పేలిపోయిన బుల్లి విమానం.

బ్రెజిల్‌లోని ఈశాన్య రాష్ట్రం మినాస్ గైరోస్‌లో జరిగిన విమాన ప్రమాదంలో ఏడుగురు మరణించారు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. సావోపాలోలోని కంపినాస్ నగరం నుంచి బయలుదేరిన బుల్లి వమానం కుప్ప కూలింది. ఈ విమానం సింగిల్ ఇంజిన్‌తో నడుస్తుంది. ఆదివారం ఉదయం 10.30 గంటలకు మైనింగ్ నగరంగా పేరొందిన ఇటాపెవా పరిధిలో గాలిలోనే పేలిపోయి ముక్కలైంది. సమాచారం తెలుసుకున్న అగ్ని మాపక దళ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. విమానంలో ప్రయాణిస్తున్న వారిలో ఏడుగురు వ్యక్తులు మరణించారని చెప్పారు. తొలుత మూడు మ్రుతదేహాలను వెలికి తీశామని అధికారులు తెలిపారు విమాన శకలాలు పర్వతం పక్కనే ఉన్న చెట్లపై, గడ్డిపై పడిపోయాయని స్థానికులు తెలిపారు. ప్రమాదానికి పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

# ఈపీఎఫ్ ఈఎస్ఐ అందిస్తున్న సేవలపై అవగాహన సదస్సు.





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ జనవరి 29 అక్షరం న్యూస్**

ఎంప్లాయూస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్,ఇఎస్ఐ అందిస్తున్న సేవలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి. హెచ్.నాగేశ్వర్ అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇ.పి.ఎఫ్.ఓ,ఇ. ఎస్.ఐ సంస్థలు సంయుక్తంగా నిది ఆప్ కె నికత్ 2.0 పేరుతో సోమవారం అవగాహనా శిబిర%శీ% నిర్వహించారు.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న అవుట్ సోర్స్ కార్మికులందరికీ ఇ.పి.ఎఫ్.తో పాటు ఇ.ఎస్.ఐ వర్తింపజేస్తూ నెలసరి చందా లు చెల్లిస్తున్నామని అన్నారు. ఆయా కార్యాలయాల చుట్టూ కార్మికులు తిరిగే అవసరం లేకుండా కార్మిక శాఖ ఆదేశాల మేరకు ఇ.పి.ఎఫ్.ఓ,ఇ.ఎస్.ఐ అధికారులు ఈ ఒక్క రోజు శిబిరాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ సంస్థల సేవలకు సంబందించి కార్మికులకు ఏ సమస్య ఉన్నా ఈ శిబిరంలో సంబందిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇ.పి.ఎఫ్.ఓ రీజనల్ కమిషనర్ తానయ్య సెల్వట్కార్ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ , పెన్షన్ , పదవీ విరమణ ప్రయోజనాలు , అవసరాల నిమిత్తం రుణాలు ఇ. పి . ఎఫ్ లో జమ చేసిన నిధికనుగుణంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఇ.పి.ఎఫ్ ఖాతాలో నిధి ఎంత ఎక్కువ వుంటే అంత ప్రయోజనం ఉంటుందని అన్నారు.ఖాతాకు తప్పనిసరిగా ఆధార లింక్ చేయడంతో పాటు నామిని పేరు చేర్చితే ఉద్యోగి మరణానంతరం వారసులకు సొమ్ము సులభంగా బదిలీ అవుతుందని అన్నారు. ఈ సంధర్భంగా ఇ ఎస్ ఐ సి , రామగుండం బ్రాంచ్ మేనేజర్ డి. కాగేశ్వర్ రావు ఎంప్లాయూస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంస్థ కార్మికుకు అందిస్తున్న వైద్య సదుపాయం,భీమా తదితర సేవల గురించి వివరించారు.పలువురు కార్మికులు శిబిరంలో పాల్గొని తమ ఖాతాలకు సంబందించి గ్రీవెన్స్ దృష్టికి తేగా నిర్వాహకులు హెల్ప్ డెస్క్ ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసి సాధ్యమైన వాటిని అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇపిఎఫ్ అధికారులు మోహన్ రెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి,ఇఎస్ఐ అధికారులు వెంకటి,రామ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అదృష్టమంటే అశోక్ గౌడ్ దే....!

- నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గా ఎంపికైన దుర్గప్పుగారి అశోక్ గౌడ్
- 25 ఏళ్ల కల సహకారం అయింది
- పలు పార్టీలో కీలక నామినేటెడ్ పదవులుచేసిన నాయకుడు
- ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఇరువురికి నమ్మిన బంటు






**మెదక్ బ్యూరో,/నర్సాపూర్ /జనవరి 29(అక్షరం న్యూస్ ):**

మెదక్ జిల్లా నర్సాపూర్ మునిసిపల్ చైర్మన్ గా దుర్గప్పుగారి అశోక్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నాడు స్థానిక మునిసిపల్ కార్యాలయంలో తూప్రాన్ మునిపల్ కమిషనర్ జయచంద్ర రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో 9 మంది బీ అర్ ఎస్ కౌన్సిలర్ ల తో పాటు స్థానిక ఎమ్మెల్యే సునీతా రెడ్డి, ఎం ఎల్ సి లు యాదవ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి ల అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మునిసిపల్ చైర్మన్ గా కొనసాగిన మురళి యాదవ్ బీ జే పీ లో చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నేపథ్యంలో ఆయన పై 9 మంది బీ అర్ ఎస్ కౌన్సిలర్ లు అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇవ్వడం జరిగింది. దాంతో తనకు సరైన కొరం లేదని గ్రహించి పదవికి రాజీనామా చేశారు. దాంతో వైస్ చైర్మన్ గా ఉన్న నహి మోద్దిన్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ రోజు జరిగిన రెగ్యులర్ మునిసిపల్ చైర్మన్ పదవి కోసం ఇన్చార్జి గా వ్యవహరిస్తున్న నహి మొద్దిన్, చిరకాలంగా పార్టీ కోసం పని చేస్తున్న అశోక్ గౌడ్ పోటీ పడ్డారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే సునీతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి లు సమావేశమై అశోక్ గౌడ్ పేరును ప్రకటించారు. దాంతో ఇన్చార్జి గా కొనసాగుతున్న నహి మోద్దిన్ మినహా 8మంది కౌన్సిలర్స్ ను క్యాంపు కు తరలించారు. కాగా చైర్మన్ పదవిని ఆశించిన నహిమొద్దిన్ ను ఎట్టకేలకు సునీతా రెడ్డి నచ్చజెప్పి సోమవారం నాడు జరిగే ఎన్నిక జరిగే స్థలానికి తీసుకువచ్చారు. 11 గంటలకు సభ్యులు నేరుగా క్యాంపు నుంచి మునిసిపల్ కార్యాలయం కు చేరుకున్నారు. వీరి వెంట స్థానిక ఎమ్మెల్యే సునీతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఏమ్మెల్సి లు యాదవ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి లు తో కలిపి 11 మంది ఏకగ్రీవంగా మద్దతు తెలుపడం తో మొదటి వార్డు సభ్యుడు అశోక్ గౌడ్ ఎన్నికైనట్లు అధికారి ప్రకటించారు. మొదటి వార్డు సభ్యుడు అశోక్ గౌడ్ మునిసిపల్ చైర్మన్ గా ఎన్నికైన నేపథ్యంలో అభిమానులు , ప్రజా ప్రతినిధులు , నాయకులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో మునిసిపల్ కార్యాలయానికి చేరుకుని అభినందనలు తెలుపుతూ శాలువాలు, పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు.

# బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**ముఖ్య అతిథులు ఎంపీ మాలోత్ కవిత, సీతారాం నాయక్**





వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ జనవరి 29 అక్షరం న్యూస్/ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో నేడు నర్సంపేట లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ

- నా ఓటమికి నేనే బాధ్యత వహిస్తాను..
- ఎవరికోసం పార్టీ ఆగదు, కారు ఎక్కేవారు ఎక్కొచ్చు.. దిగేవారు దిగొచ్చు.
- 3 రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తల సమావేశం జరగాలి.
- అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందుబాటులో ఉన్నాము. ఇప్పుడు కూడా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం 24 గంటలు తెరిచే ఉంటుంది మా స్టాఫ్ కూడా ఎప్పటికి అందుబాటులో ఉంటారు.
- త్వరలో పార్లమెంటు ఎన్నికలు రానున్నాయి.
- పార్టీ నిలపెట్టిన ఎంపీ అభ్యర్థిని గ్రామ,బూత్ స్థాయి నుండి గెలిపించాలి.
- కాంగ్రెస్ పార్టీ వాళ్ళు చిల్లర రాజకీయం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో అనుచితంగా వ్యవహరిస్తున్నారు.
- ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయింది.
- ఇంతవరకు రెండు ఎకరాలు పైబడి ఉన్న రైతులకి రైతుబంధు గాని, పాఖాలకు గోదావరి నీళ్లు గాని ఇచ్చిన దాఖలాలు లేవు..
- బిఆర్ఎస్ ప్రభుత్వం 5 సంవత్సరాలు పొడుగునా వ్యవసాయానికి నీళ్లు అందివ్వడం జరిగింది.
- ఊళ్ళల్లో కరెంటు సమస్యలు వింటున్నాము.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వంద రోజులు గడువు మార్చి 14 కి అయిపోతుంది.
- ప్రతిపక్షం అంటే ఎలా ఉంటుందో మనమందరం కాంగ్రెస్ పార్టీకి చూపించాలి.
- గత ఆరు నెలల నుండి నర్సంపేట డెవలప్మెంట్ కోసం తీసుకువచ్చిన జీవోలను, పథకాలను ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్యే అపమని చెప్పడంతో ప్రభుత్వం ఆపివేసింది.
- ఇప్పటివరకు రూ. 760 కోట్ల నిధులను నర్సంపేట అభివృద్ధి కోసం తీసుకురాగా, ఆ పనులన్నింటినీ స్థానిక ఎమ్మెల్యే ఆపాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.
- నియోజకవర్గానికి వచ్చిన 760 కోట్ల రూపాయల గురించి చర్చ జరపాలి.
- తెలంగాణలో ఎక్కడ లేనటువంటి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని మన నర్సంపేటకి కేసీఆర్ చొరవతో తీసుకుని రావడం జరిగింది.
- కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నుండి స్థానిక జిల్లా కలెక్టర్ కి జీవోను అపమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.
- నియోజకవర్గంలో టెండరైన చాలా పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.
- ఇప్పటివరకు నియోజవర్గంలో 1360 పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.
- వచ్చిన నిధులలో ఏ ఒక్క రూపాయి ల్యాప్స్ అయినా మేము ఊరుకోము.
- కొత్త పనులకు నిధులను తేవాల్సిన అవసరం లేదు, తీసుకువచ్చిన నిధులను ఉపయోగించుకుంటే చాలు..

లిఎంపీ కవిత మాట్లాడుతూ.

- సంవత్సరం పొడుగునా ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి మన పెద్దన్న..
- నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నో కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చాడు.
- గొప్ప విజన్ ఉన్న నాయకుడు మన పెద్దన్న..
- ఇంత మంచి నాయకుడు కూడా ఓడిపోవడం ఈ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న దురదృష్టకరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్,జెడ్పీ ఫ్లోర్ లీడర్ స్వప్న , వైస్ జెడ్పీ చైర్ పర్సన్, ఒడిసిఎంస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, వివిద మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, పిఏసిఎస్ ఛైర్మన్లు, డైరెకర్లు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపి సిహెచ్పిలో నూతన స్టీల్ బంకర్లు ఏర్పాటు

## బంకర్లను పరిశీలించిన ఇంజనీర్ నాగరాజు

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి29,(అక్షరం న్యూస్):**

సింగరేణి కాలరీస్లోని మందమర్రి డివిజన్ పరిధిలో గల రామకృష్ణాపూర్ సి. హెచ్.పి.లో బొగ్గు రవాణా వేగవంతం కొరకు పాతవైన కాంక్రీట్ బంకర్లతో కష్టంగా ఉండటం వలన ఆ బొగ్గు రవాణాకు ఎట్టి పరిస్థితుల్లో ఆటంకం కలగకూడదనే మంచి సంకల్పంతో నూతన స్టీల్ బంకర్లను నిర్మించారు.ఆ నిర్మాణ పనులు వేగవంతంతొ నాణ్యతగా జరపడానికి సోమవారం ఏరియా ఇంజనీర్ (ఏ.జి.ఎం.ఈ అండ్ ఎం)నాగరాజు ఆ ప్లాంట్ లో పర్యవేక్షించారు.ఆ నేపథ్యంలోనే నూతనంగా నిర్మిస్తున్నా7 నెంబరు అండ్ 8 నెంబరు స్టీల్ బంకర్లు నడుపుటకు త్వరలో సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.ఆ కార్యక్రమంలో సిఎస్పీ ఇంచార్జ్ ఇంనీర్ చంద్రమౌళితో కలిసి ఆ రోజు సబంధిత బంకర్ల పనుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్‌కి సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం వినతి



**కరీంనగర్/సైదాపూర్,జనవరి29(అక్షరం న్యూస్):**

సోమవారం మండల సార్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఆరెపల్లి గ్రామంలో బిసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి సర్పంచులు తమ గ్రామాల్లో పలు సమస్యలు,నిధులు పరిష్కారం కోసం ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఇక్కడ సర్పంచులు కాయిత రాములు,రాజిరెడ్డి,పాపయ్య, అబ్బిడి పద్మ రవీందర్ రెడ్డి,పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -29 అక్షరం న్యూస్**

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ప్రజల అర్జీలను స్వీకరించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని పద్మావతి కాలనీ శారద నగర్ కు చెందిన అలెగం రమేష్ మల్కాపూర్ శివారు సర్వే నెంబర్ 102లో తప్పుడు హద్దులు రోడ్ల ఆక్రమణకు సంబంధించిన రిజిస్ట్రేషన్ గురించి ఫిర్యాదు చేయగా, రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి మండలం మూలసాల గ్రామానికి చెందిన కే. సుదర్శన్ తన కుమారుడు తనను పోషించకపోవడం గురించి ఫిర్యాదు చేయగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో సి.హెచ్. మధుసూధన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాంత రావు



**మద్నూర్ /జనవరి 29(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు మద్నూర్ మండలం కొడ్చిరా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. సోమవారం రోజున గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కాంత రావుకు గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, ఎంపీటీసి రాదబాయి స్వాగతం పలుకుతూ శాలువా, పుష్పగుచ్చం అందించి అభినందించడం జరిగింది. గ్రామంలో వ్యవసాయ రైతుల కోసం 22 లక్షల నిధులతో నిర్మించినటువంటి రైతు వేదిక భవనం ను ఎమ్మెల్యే కాంత రావు ప్రారంభించడం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే కాంత రావు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్ద పీఠ వేసి వారి సంక్షేమానికి పెద్ద పీఠ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రైతు వేదిక ద్వారా వ్యవసాయ అధికారులతో రైతన్నలకు పంట దిగుబడి, పంట సాగు విధానం పై రైతులకు అవగాహన కల్పించి రైతులు లాభర్జనలు పొందే విధంగా వ్యవసాయ అధికారులు సెక్టర్లలో అందుబాటులో ఉండి సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు వ్యవసాయం పై ఎలాంటి సందేహాలు ఉన్న, పంట సాగులో సమస్యలు వచ్చిన వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకోవెల్లి పంట దిగుబడి చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండదండాలుగా ఉండి సహాకారం అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థులు గ్రామ అభివృద్ధి కొరకు ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు దృష్టికి తీసుకోవెళ్లడం జరిగింది. గ్రామ సమస్యలను కూడా పరిష్కరించి కొడ్చిరా గ్రామ అభివృద్ధికి తన వంతు సహాకారం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో రిలాయన్స్ ఫౌండషన్ ద్వారా నిర్మించినటువంటి మంచి నీటి ట్యాంకును ప్రారంభించడం జరిగింది. మంచి నీటి ట్యాంకు ప్రారంభం కావడం తో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు, వ్యవసాయా రైతన్నలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# టిటియు క్యాలండర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు

**మద్నూర్ /జనవరి 29(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

కామారెడ్డి జిల్లా టి టి యు ఉపాధ్యాయ యూనియన్ క్యాలండర్స్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు ద్వారా ఆవిష్కరించడం జరిగింది. జుక్కల్ మండలం లాడేగావ్ గ్రామ పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే కు జిల్లా టి టి యు అధ్యక్షుడు ముజీభోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంబ్లె గోపాల్, జుక్కల్ మండల అధ్యక్షులు కాంబ్లె సాయిలు, ప్రధాన కార్యదర్శి షేక్ ఉమార్, మర్యాద పూర్వకంగా కలిసి యూనియన్ క్యాలండర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఎమ్మెల్యే తో ఉపాధ్యాయ బృందం సభ్యులు విద్య అభివృద్ధి పై పలు విషయాలు మాట్లాడటం జరిగింది. జుక్కల్ నియోజక వర్గంలో విద్య పట్ల ప్రత్యక దృష్టి పెట్టి పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ప్రవేటు కంటే దిటుగా అందె విధంగా ఉపాధ్యాయుల ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంజీవ్, శంకర్, రవి, రమేష్, వెంకట్ రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీ అమలు చేస్తున్న దేవుడు "ఆది"...!

**హామీ ఇచ్చాడు..అమలు చేస్తున్నాడు.**
**'ఆదికి' ప్రత్యేక కృషితో రోడ్డుకు మరమ్మతులు.**
**తీరనున్న తుర్కాషి నగర్ ప్రజల రవాణా కష్టాలు.**
**ఎన్నో ఏండ్ల తరబడి ఎదుర్కొంటున్న రవాణా కష్టాలు తీరనున్నాయంటూ ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు.**
**ప్రభుత్వ విప్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.**



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జనవరి - 29 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం తుర్కాశి నగర్ లోమాములుగా ఏ నాయకులైన ఎన్నికల ప్రచారంలో భాగంగా తానే గెలవాలనే తపనతో ఎన్నో హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత వాటిని అమలు చేసేందుకు ఇబ్బందులు పడతారు. కానీ అందరి నాయకులకు భిన్నంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాత్రం తాను ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ, నియోజకవర్గ ప్రజల కష్టాలను తీరుస్తూ, అందరి మన్ననలు పొందుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని తుర్కాశి నగర్ గ్రామానికి వెళ్లిన 'ఆది శ్రీనివాస్' కు అక్కడి స్థానికులు ఫాజుల్ నగర్-తుర్కాషి నగర్ రోడ్డు కష్టాలను వివరించారు. దీనిపై స్పందించిన 'ఆది' మాట్లాడుతూ గెలిచిన వెంటనే రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ క్రమంలో ఆనాడు ఇచ్చిన హామీ మేరకు సోమవారం ఫాజుల్ నగర్ నుండి తుర్కాశి నగర్ వరకు ఉన్న 3 కిలోమీటర్ల రోడ్డుపై మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం ఆధ్వర్యంలో గుంతల రోడ్డుపై మట్టి పోస్తూ తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. త్వరలోనే తారు రోడ్డు వేసేందుకు శ్రీకారం చుట్టారు. దీంతో తుర్కాషి నగర్ వాసుల రవాణా కష్టాలు తీరనున్నాయి. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ మేరకు రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టడంతో ఎన్నో ఏళ్లుగా తాము ఎదుర్కొంటున్న రవాణా కష్టాలు ఇక తీరనున్నాయని, తమ ఇబ్బందులను గుర్తించి రోడ్డు నిర్మాణానికి కృషిచేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పార్టీ ఇన్సూరెన్స్ చెక్కుల అందజేత.**



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జనవరి 29 అక్షరం/**
బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ముందస్తు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సంక్షేమంపై ప్రభావం పడొద్దని, పార్టీలో సాధారణ సభ్యత్వం అయినా, క్రియాశీల సభ్యత్వమైన సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడం జరిగింది. పార్టీపరంగా కార్యకర్తల సంక్షేమ విషయంలో సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెల్లించడంలో బిఆర్ఎస్ పార్టీ భారతదేశంలోనే ముందు వరుసలో ఉంది.ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన చెన్నరావుపేట మండలం బోడ మాణిక్యం తండా గ్రామానికి చెందిన లిబోడ సురేష్లి, అదేవిధంగా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన లికుతాడి ఎల్లమ్మలి ల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ.4 లక్షల (ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున) చెక్కులను నేడు వారికి అందచేయడం జరిగింది. ఎలాంటి పైరవి లేకుండా కేవలం సభ్యత్వం తీసుకున్నటువంటి, అన్ని కులాలకు చెందిన కార్యకర్తలకు లాభం పొందే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగింది. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు కేసీఆర్కి, మాజీ ఎమ్మెల్యే పెద్ది కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత,మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పి కోఆప్షన్ సభ్యులు, జెడ్పిటిసి, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ భాద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారుల సమాచారం అందించాలి

**- ఏసీబీ డిఎస్పి వీ.వీ.రమణమూర్తి**
**-ఎక్కడ అవినీతి జరిగిన ఏసీబీ అధికారులకు సమాచారం అందించండి**
**-ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన, లంచం అడిగితే ఏసీబీ అధికారులకు తెలపండి**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -29 అక్షరం న్యూస్**
ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన, లంచం ఇవ్వందే పని చేయమని ఇబ్బంది పెట్టే వారి సమాచారం తమకు తెలపాలని అవినీతి నిరోధక శాఖ డిఎస్పి వి.వి. రమణ మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన వారి పేర్లు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, సమాచారం అందించిన వారి వివరాలు, పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఏ అధికారి అయినా లంచం ఇవ్వందే పని చేయమని ఇబ్బంది పెడితే, వెంటనే తమకు తెలియ జేయాలని, సదరు అధికారులను ట్రాప్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ అవినీతి జరిగిన అవినీతి నిరోధక శాఖ డిఎస్పి వి.వి. రమణమూర్తి 9154388954, ఇన్స్పెక్టర్ రాము 9154388956, ఇన్స్పెక్టర్ తిరుపతి 9154388955, ఇన్స్పెక్టర్ రవీందర్ 9154388957 లను సంప్రదించాలని ఏసీబీ డిఎస్పి వీ.వీ. రమణమూర్తి ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలి...!

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన ప్రారంభం.**
**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ప్రభుత్వ విప్.**





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 29 (అక్షరం న్యూస్):**
విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు..విద్యార్థిని విద్యార్థులు పరీక్షల సమయంలో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి అన్నారు.. పరీక్షల సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఈ మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో తనను భాగం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు..విద్యార్థి జీవితం తిరిగి రాదని ఈ సమయాన్ని వృధా చేయకుండా, కళాశాలలో అధ్యాపకులు చెప్పింది శ్రద్ధగా విని వాటిని పాటించాలన్నారు..మనిషి జీవితంలో ఒక చక్కటి మార్గాన్ని ఎన్నుకోవడానికి ఇంటర్మీడియట్ విద్యార్థి వయసు ముఖ్యమన్నారు.. ఈ సమయంలోనే సరైన నిర్ణయం తీసుకుంటే జీవితంలో స్థిరపడతామన్నారు..సమాజంలో చాలామంది సెల్ఫోన్లో నిమగ్నమై తమ విలువైన కాలాన్ని వృధా చేసుకుంటున్నారని, కానీ మీరు అలా చేయకుండా సమయాన్ని మీ భవిష్యత్తు బాగు కోసం మంచిగా చదువుతూ ఉపయోగించుకోవాలన్నారు..అనంతరం కళాశాల విద్యార్థులచే కలసి భోజనం చేశారు..

## దశలవారిగా అభివృద్ధికి కృషి చేస్తా...!

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
మారుపక గ్రామంలో పల్లె దవాఖాన ప్రారంభం.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 29 (అక్షర న్యూస్):**
దశలవారీగా అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తానని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు..సోమవారం వేములవాడ అర్బన్ మండలం మారుపక గ్రామంలో నూతన పల్లె దవాఖానతో పాటు,సీసీ రోడ్లకు భూమి పూజ ను జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవరెడ్డి తో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పల్లె దవాఖానాల ద్వారా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని అన్నారు.. ప్రజలకు అనారోగ్య సమస్యలు ఉంటే దూర ప్రాంతాలకు వెళ్ళకుండా అందుబాటులోనే పల్లెల ద్వారా చికిత్స జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమను ఒకవైపు అభివృద్ధిని మరోవైపు కొనసాగిస్తుందని అన్నారు.. అభివృద్ధి అనేది కొనసాగిస్తూ మన ప్రాంతాన్ని రంగంలో అగ్రగామిగా ఉండడానికి కృషి చేస్తానన్నారు. బ్రిడ్జి నిర్మాణాలతో పాటు రైతులకు ఉపయోగపడే వరి కల్లాలని త్వరలో నిర్మించుకుందామన్నారు.. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా చేస్తామన్నారు..అందులో భాగంగా గెలిచిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు వంటి జరిగాయని గుర్తు చేశారుమహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచాలని రవాణా శాఖ మంత్రిని కోరగా 9 బస్సులను మంజూరు చేశారని అన్నారు.. త్వరలోనే మిగతా హామీలను అమలు చేస్తామన్నారు..

## వేసవిలో త్రాగు నీటి ఎద్దడి వస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే దొంతి



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /జనవరి 29 అక్షరం న్యూస్/**
పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ ఇంజనీర్లు, గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డినియోజకవర్గం ప్రజలకు వేసవిలో త్రాగు నీటి ఎద్దడి వేస్తే సహించేది లేదని నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ ఎస్సీ ఈ డి ఈ, లతో నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజక వర్గంలోని ప్రజలకు మిషన్ భగీరథ నీటిని పూర్తిస్థాయిలో అందించుటకు అవాంతరాలు రాకుండా మిగులు పనులన్నీ పూర్తి చేసి వేసవిలోగా త్రాగునీటి సరఫరా నిరంతరాయంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ ఏఈలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ట్యాంక్ బహూకరణ

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 29:**
మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పదవ తరగతి (2000-2001 ) బ్యాచ్ కి చెందిన విద్యార్థులు పాఠశాలకు వాటర్ ట్యాంక్ ( సింటెక్స్)ను సోమవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఉన్న ఊరును, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలను మరువద్దని దృఢ సంకల్పంతో విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ట్యాంక్ ని అందిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మునుముందు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి 2001బ్యాచ్ విద్యార్థులు సతీష్,మల్లేష్,అశోక్, కుమారస్వామి,యాకుబ్ పాషా ,స్వరూప,పద్మ,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి మన చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం..!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 29 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నాంపెల్లి గ్రామానికి చెందిన నగరపు ప్రశాంత్ కు 23-01-2024 రోజున యాక్సిడెంట్ కు గురికావడం కారణంగా కాలుకి తీవ్ర గాయం అయింది కాలు మోకాలి వరకు తీసివేయడం జరిగింది. అలాగే కాలు ఇంకా రెండు చోట్ల విరిగింది, మెడకు సంబంధించిన ఎముక కూడా విరిగింది ఇతను నిరుపేద కుటుంబానికి చెందినవారు రెక్కాడితే ఆడితే కానీ డొక్కనిండే పరిస్థితి ఇంటికి పెద్దదిక్కు ఇతని కుటుంబానికి నిరుపేద కుటుంబం ఇలాంటి పరిస్థితిలో ఉన్నారని తెలుసుకొని వారి స్వగ్రామానికి వెళ్లి గాయపడిన సదరు వ్యక్తి ఇంటి వద్దకు చేరుకొని నగరపు ప్రశాంత్ కుటుంబానికి మన చారిటబుల్ ట్రస్ట్ వారు వారికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.ఇంకా ఎవరైన దాతలు పెద్ద మనసుతో మీకు తోచిన సహాయం చేయగలరని వేడుకుంటున్నారు.. ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు..

## పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**




**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/జనవరి 29 అక్షరం న్యూస్/**
నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ లోని ఏ ఐ ఎఫ్ డీ ఎస్ ( అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ) ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి గణిపాక బిందు అధ్యక్షత నిర్వహించారు అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. బకాయిలు రాక చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలి ప్రభుత్వ పాఠశాలలోని మౌలిక సమస్యలతో కొట్టుమిట్టాలాడుతున్నాయని కనీస భవనాలు ఫర్నిచర్ ఉపాధ్యాయులు మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు విద్యకు అందని ద్రాక్ష లాగా ఉందని అన్నారు.జూనియర్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు.సంక్షేమ హాస్టల్లో సొంత భవనాలు లేక అధ్యభవనాల్లో ఉంటున్నాయని కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యూనివర్సిటీలలో పరిస్థితి కూడా అధ్వానంగా ఉన్నాయి అధ్యాపక కొరత సమస్యలతో పేరుకుపోయి ఉంది. మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేయాలి. వాటిని అభివృద్ధి పరచాలి. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టాలి అని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని అన్నారు ఉద్యోగ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు
ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పేరుక వంశీ బిందు గీత సాగరిక శ్రీకాంత్ సాగర్ స్రవంతి లడ్డు తదితరులు పాల్గొన్నారు

## మెడికొండ చౌరస్తాలో సూచిక బోర్డు ని ఏర్పాటు చేసిన స్వామీ వివేకానంద యూత్

**-అభినందనలు తెలిపిన పట్టణ ప్రజలు**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి29/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో జోగులంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని మేడికొండ చౌరస్తా లో ఫ్లెక్సీ బోర్డ్ (సూచిక బోర్డు)ని ఏర్పాటు చేసిన స్వామీ వివేకానంద యూత్ మంత్రాలయం,నాగులదిన్నె,ఎమ్మిగనూరు,ఆదోని ,బళ్ళారి తదితర ప్రాంతాలకు వెళ్ళే వాహన దారులకు చౌరస్తాలో దిక్సూచి బోర్డ్ లేక ఇబ్బంది పడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని స్వామీ వివేకానంద యూత్ అధ్యక్షుడు మల్లికార్జున, మేడికొండ మాజీ సర్పంచ్ వెంకటేశ్,బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అశ్వ మారెప్ప మరియు వారి మిత్రబృందం స్వామీ వివేకానంద యూత్ సభ్యులు,మహేంద్ర మాజీ కౌన్సిలర్, చాకలి విరేష్, వి వీరేష్,అనిల్,ముగొనిపల్లి అంజి,రవి,టిఫిన్ సెంటర్ అంజి,గోపాల్,తదితరులు కలిసి సూచిక బోర్డు ను ఏర్పాటు చేశారు.

## తిమ్మప్ప స్వామి హుండి ఆదాయం రూ.24,07,139

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి29/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.24,07,139 వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ దేవాలయ చైర్మన్ ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం దేవాలయ ఆవరణంలో నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో రూ.24,07,139 రాగా గత ఏడాది రూ.20,11,134 కాగా ఈసారి రూ.3,96,005 ఆదాయం పెరిగిందని తెలిపారు. చింతల ముని రంగస్వామి దేవాలయం హుండీ ఆదాయం రూ.1,08,850 కాగాగత ఏడాది రూ.85,625 రాగా ఈసారి రూ.23,225/- ఆదాయం పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు దేవాలయ సిబ్బంది సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.



## కరాటే పోటీలలో రూపా స్కూల్ విద్యార్థి ప్రతిభ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జనవరి 29/ అక్షరం న్యూస్ : తెలంగాణ ఆంధ్ర ఉమ్మడి రాష్ట్రాల ఓపెన్ కరాటే పోటీలలో భద్రాచలం పట్టణంలోని రూపా స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచే 20 24 ఛాంపియన్ గా నిలిచారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కరాటే పోటీలలో రూపాస్కూల్ విద్యార్థులైన భార్గవరాం వయసు ఐదు సంవత్సరాలు తన ప్రతిభను చూపించి కరాటే పోటీలో ఛాంపినగా నిలిచి మొదటి బహుమతిని అందుకున్నారు అదేవిధంగా మరో విద్యార్థి నాగిని వర్ధన్ కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి 20 24 ఛాంపినగా నిలిచాడు. రెండు రాష్ట్రాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ కరాటే పోటీలలో ఛాంపిఎన్ గా నిలిచిన విద్యార్థులను రూపా స్కూల్ ఆవరణలో కరెస్పాండెంట్ ముని కేశవ్ అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని కోరారు. రూప స్కూల్ లో మొదటి నుండి విద్యతోపాటు క్రీడలకు అలాగే సామాజిక సేవలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీయడంలో ముందుంటామని అన్నారు. గతంలో కూడా రూప స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విషయాన్ని గుర్తు చేశారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూపా స్కూల్ ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బెస్ట్ ప్రిన్సిపాల్ దేవదాసు కు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 29/ అక్షరం న్యూస్ : గిరిజన గురుకుల విద్యాసంస్థ ప్రిన్సిపల్ ఎం. దేవదాసు బెస్ట్ ప్రిన్సిపాల్ గా ఎంపికై రిపబ్లిక్ డే రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న నేపథ్యంలో సోమవారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ప్రిన్సిపల్ దేవదాసును ఘనంగా సన్మానించారు. గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభలో వక్తలు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ పాఠశాల, కళాశాల బాలికలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. తమ పాఠశాల, కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ కు బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. సన్మాన గ్రహీత ప్రిన్సిపల్ ఎం దేవదాసు మాట్లాడుతూ..పాఠశాల, కళాశాలకు చెందిన అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం సమన్వయంతో వ్యవహరించి విద్యా ప్రగతికి దోహదం చేస్తున్నారని, విద్యార్థినిలు కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని ప్రశంసించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి ఈ అవార్డు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. బసవ కుమారి,ఎల్. సరస్వతి, సీనియర్ అధ్యాపకులు జోష్ణ, వసంత కుమారి, శారద, అరుణ కుమారి, జగన్మోహిని, జివిఎల్, రాంబాబు, వీరభద్రం, తోటమల్ల బాలయోగి,టీచర్స్ సరోజినీ, ఝాన్సీ, సుజాత, దుర్గ, అకౌంటెంట్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సభని అడ్డుకోవడం సిగ్గుచేటు

- తెలంగాణ లో విద్యా రంగ సమస్యలు పరిష్కరించాల ని నిత్యం పోరాటాలు.
- పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ని అడ్డుకోవడాన్ని ఖండించండి పి డి ఎస్ యు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 29/ అక్షరం న్యూస్ : పట్టణంలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ కు పోలీసులు అనుమతిని నిరాకరిస్తూ సభను అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని అలాగే ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఈ చర్యను ఖండించాలని పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కోశాధికారి ఎం వెంకట్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన అప్రకటిత నిర్బంధం అలాగే కొనసాగుతుందని ప్రజా పరిపాలన అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం భద్రాచలం పట్టణంలోని ఆదివాసి భవన్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి డి ఎస్ యు జనరల్ కౌన్సిల్ సభకు మరియు విద్యార్థుల ప్రదర్శనకు అనుమతి నిరాకరిస్తూ సభ ప్రాంగణంలోకి వచ్చి సభను అడ్డుకోవడం ఎంత వరకు సరి అయిన చర్య అని విద్యార్థుల సభని అడ్డుకోవడం సిగ్గుచేటని విద్యాశాఖకు మంత్రిని కేటాయించలేని కాంగ్రెస్ ప్రభుత్వం రోజులు గడవలేదు అంటూ విద్యారంగం పై నోరు మెదపటం లేదు కాని విద్యార్థి సంఘ సభలను అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందుండి నడిచి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ లో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న పి డి ఎస్ యు ని కేసీఆర్ ప్రభుత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పి డి ఎస్ యు ని ఐరన్ హ్యాండ్ తో డీల్ చేస్తా అని కెసిఆర్ నిరంకుశత్వం నియంతృత్వం ప్రదర్శిస్తే విద్యార్థులు ఇంటిదారి పట్టించారు అని నేడు రాష్ట్రంలో అదే తీరు పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెడుతుందని ఇదే పరిపాలన వ్యవస్థ కొనసాగితే కాంగ్రెస్ కు కూడా బి ఆర్ ఎస్ గతే పడుతుందని ప్రజా పరిపాలన అంటూ ప్రభుత్వ భవనాలకు మహనీయుల పేర్లు పెట్టడమే కాదు ఆచరణలో ప్రజా పరిపాలన ఉండాలని తక్షణమే నిర్బంధం నియంతృత్వం అమలు చేసే బదులు విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని ఇలాంటి దుశ్చర్యలను చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని మరోమారు వారు కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు జె మంజుల, జిల్లా అధ్యక్షుడు ఎ సాంబ, కోశాధికారి జె గణేష్ జిల్లా నాయకులు ప్రణయ్, ప్రియాంక, నాయకులు అజుమ్,సింధు, చరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి..ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / జనవరి 29 /అక్షరం న్యూస్ : జాతీయ స్థాయి రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా, వాహనచోదకులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సోమవారం భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్డు మీద తమ వాహనాలను వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. వాహనాన్ని నడిపే డ్రైవర్లు కంటి చూపుపై అశ్రద్ధ చూపవద్దని దగ్గరచూపు, దూరపుచూపు లోపాలు ఉంటే కంటి వైద్యులను సంప్రదించి చూపించుకోవాలని కోరారు. డ్రైవర్లకు కంటిచూపు బాగా ఉంటేనే ప్రయాణికులను వారి గమ్యాలకు సురక్షితంగా చేర్చి, మీరు కూడా మీ కుటుంబాన్ని కలుసుకొని సంతోషంగా ఉంటారని తెలిపారు. డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు .రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం 20 నుంచి 30 సంవత్సరాల లోపు వారే అధిక శాతం మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చట్టరీత్యా శిక్షలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం జాతీయ రహదారిపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం,అతివేగం తగదని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలన్నారు. బైక్ లపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ అదే విధంగా కారు నడిపే సమయంలో సీల్డ్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ లు వెంకన్న , శ్రీనివాస్ , ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకుడు కనుమల్ల రాజశేఖర్ కీ కాంగ్రెస్ పార్టీ ప్రశంసా పత్రం

- గడప గడప క్యాంపెయిన్ లో కరీంనగర్ జిల్లాలో రాజశేఖర్ కీ ప్రథమ స్థానం
- ప్రశంస పత్రం అందించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి/ కరీంనగర్,జనవరి 29 (అక్షరం న్యూస్ )

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ముఖ్య కారణం అయిన గడప గడప క్యాంపెయిన్ లో కరీంనగర్ జిల్లా లో కనుమల్ల రాజశేఖర్ కు మొదటి స్థానం వచ్చినందుకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి చొప్పదండి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కనుమల్ల రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవను గుర్తించి ప్రశంస పత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా కనుమల్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రాన్ని చొప్పదండి శాసన సభ్యులు మేడిపెల్లి సత్యమన్న చేతుల మీదుగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. తనకి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరున పేరున ధన్యవాదాలను రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిగాల చందు ,తోడేటి విద్యాసాగర్, బండారి అఖిల్ గౌడ్, గుండెటి విజయకుమార్ ,తదితరులు పాల్గొన్నారు


## విద్యుత్ కార్మికుల హక్కుల సాధన కేవలం టిఆర్.వీకే.ఎస్ తోనే..

**ఇతర యూనియన్ల నుంచి టిఆర్.వీకే.ఎస్ లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్న కీలక నేతలు: చారుగుండ్ల రమేష్**



భద్రాద్రి జిల్లా /పాల్వంచ /జనవరి.29/ అక్షరం న్యూస్‌బీ విద్యుత్ కార్మికుల హక్కుల సాధన కేవలం తెలంగాణ విద్యుత్ కార్మికుల సంఘం తోనే సాధ్యమని టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శి చారు గుండ్ల రమేష్ అన్నారు. వేరే యూనియన్ నుంచి మళ్ళీ తిరిగి టిఆర్.వీకే.ఎస్ సంఘం లోకి వచ్చిన 6వ దశ జేపీఏలు హమీద్ మరియు ప్రసాద్ కీలక నేతలను సంఘం కండువా కప్పి టిఆర్.వీకే.ఎస్ సంఘం లోకి సాదరంగా ఆహ్వానించిన చారుగుండ్ల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు కార్మికుల హక్కుల సాధనలో టిఆర్.వీకే.ఎస్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడిందని ,సంఘం పోరాట పటిమకు ఆకర్షితులై ఎంతో మంది సంఘంలో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ 5, 6 దశల రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు కె. రవికుమార్ ,ఎస్. కె. సుభాని, రీజినల్ ట్రెజరర్ పప్పు విజయ శంకర్, రాష్ట్ర నాయకులు ఆర్.శ్రీనివాస్, పాశం రవిబాబు, తోట అనిల్ , బ్రాంచ్ నాయకులు పటాన్ మహమ్మద్ ఖాన్ , కేటిపిఎస్ 7 వ దశ రీజనల్ ట్రెజరర్ అచ్చ కోటిలింగం,ఎం. డి.అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ విగ్రహం రామా గౌడ్ ద్వితీయ వర్ధంతి...



మెదక్ బ్యూరో/పెద్దశంకరంపేట /జనవరి 29(అక్షరం న్యూస్):

మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ విగ్రహం రామ గౌడ్ ద్వితీయ వర్ధంతిని కల్లు గీత కార్మిక సంఘం నాయకులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రమాగౌడ్ తనయుడు వేణు గౌడ్ మాట్లాడుతూ... తన తండ్రి ప్రతి నిత్యం ప్రజల కోసం పోరాడేవారని, ప్రజల సమస్యల పరిష్కారం ఎంతో కృషిచేశారని పేర్కొన్నారు. పెద్ద శంకరంపేట అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో విగ్రహం వేణు గౌడ్ మరియు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ నాయకులు నరసింహ గౌడ్ డివిజన్ బాధ్యులు భూమా గౌడ్ సురేందర్ గౌడ్ అన్వేష్ గౌడ్ మరియు ఆయన అభిమానులు నర్వ మాణిక్యం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, డి రాజు తదితరులు పాల్గొన్నారు..

## ప్రారంభోత్సవానికి ముస్తాబైన పేద వృద్ధురాలి గృహ నిర్మాణం

- దాతలందరికీ పేరు పేరున ధన్యవాదాలు
- ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్న కుమార్



కొడకండ్ల,జనవరి29(అక్షరం న్యూస్):

కొడకండ్ల మండల కేంద్రంలో ఓ పేద వృద్ధురాలు గత కొన్ని సంవత్సరం లుగా శిథిలావస్థలో ఉన్న పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తున్న విషయాన్ని తెలుసుకొన్న ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్న కుమార్ పేద వృద్ధురాలి పరిస్థితిని చూసి చలించి పోయి దాతల సహకారంతో కేవలం15 రోజుల్లోనే ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాలంటరీలతో చిన్న గృహ నిర్మాణం చేసి ముస్తాబు చేసి ప్రారంభోత్సవా నికి సిద్ధం చేసి ఉంచారు. త్వరలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ చే గృహ ప్రవేశం చేయించి ఆ ఇంటిని అప్పగిస్తామని అద్యక్షులు తెలియజేశారు. ఈ గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం,వస్తు సాయం,మాట సాయం,చేతి సాయం చేసిన ప్రతీ ఒక్క దాతకి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలియజేశారు. గృహ నిర్మాణం చేయుటకు అహర్నిశలు శ్రమించి కష్ట పడిన ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాలంటీర్లు పకిడిదల్. అజయ్, కొరిపల్లి నుండి సుధాకర్,కొడకండ్ల మోడల్ స్కూల్ నుండి పీఈటి జెరుపోతుల.సుధాకర్,భాషిపాక ప్రభాకర్,నర్సింగాపురం నుండి తెలుకలపెల్లి.రాజు, కొడకండ్ల నుండి బోధాస్.రాజు,ప్రదీప్,చరణ్,మై రెడీమర్ స్కూల్ ఇంఛార్జి హెడ్మాస్టర్ నాగాలాండ్ టీచర్ సునెప్ జమీర్ నీ స్థానికులు మరియు అధ్యక్షులు అభినందించారు.

## ఆరేళ్ల కల సాకారమైన వేళ...

- మంత్రి పొంగులేటి చొరవతో అప్పల నర్సింహాపురానికి బస్సు సర్వీస్
- గ్రామ నాయకుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 29/ అక్షరం న్యూస్:/ నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం గ్రామస్తుల ఆరేళ్ల కల మంత్రి పొంగులేటి చొరవతో సాకారమైంది. గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు తమ గ్రామానికి బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని చెబుతూ ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు. వెంటనే ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన అధికారులు బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఆ గ్రామానికి బస్సు రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎనికె జానకి రామయ్య మన్నే నగేష్ శీలం పెద్ద వెంకటేశ్వర్లు పుసులూరి విశ్వనాథం పెంటమాల అశోక్ వెంపటి స్వామి అయినాల భాస్కరరావు తదితరులు ఉన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ను సన్మానించిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.29/ అక్షరం న్యూస్‌బీ నూతన డీసీఎంఎస్ చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన కొత్వాల శ్రీనివాసరావు ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలిసి బొకే శాలువా తో సత్కరించారు.

### పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం పెద్దమ్మతల్లి దేవాలయంలో చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాలకు పెద్దమ్మతల్లి దేవాలయం ధర్మకర్తలు, పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కొత్వాలను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగుడి డైరెక్టర్లు ఎస్వీ ఆర్కే ఆచార్యులు, గంధం వెంగళరావు, కిలారు నాగమల్లేశ్వరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, సర్పంచ్ బానోత్ అనిత, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, వీసంశెట్టి శ్రీను, బాదర్ల జోషి, గంధం నర్సింహారావు, కందుకూరి రాము, గంధం సతీష్, బానోత్ బాలాజీ, దయాకర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, అంబికా రెడ్డి, కొము చారి, బ్రహ్మ చారి, రామా, ఉప సర్పంచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/జనవరి-29(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ చిగురు నరేష్ తండ్రి చిగురు రాములు ఇటీవల మృతి చెందడం తో రాములు, దశ దినకర్మ కు జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట అగయ్య . వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు వీరితో పాటుఎల్లారెడ్డి పేట సింగిల్ విండో చైర్మన్ కృష్ణ రెడ్డి ,ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు లు పరామర్శించారు

## విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

- టిఆర్టిఎఫ్ డైరీ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి-29(అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టి ఆర్ టి ఎఫ్ 2024 డైరీని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి ఆర్ టి ఎఫ్ బాధ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యారంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగుతామని పిలుపునిచ్చారు. నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులను తిరిగి కొనసాగించుటకు తగిన చర్యలు చేపడతామన్నారు. పెండింగ్ లో ఉన్న డిఎ ల విడుదలకు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, సిరిసిల్ల మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్, టిఆర్టిఎఫ్ నాయకులు గాజెంగి విష్ణు, పేరుక వెంకటేశ్వరరావు, బూస చంద్రశేఖర్, వంతడుపుల రాము, గూడెల్లి నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి జీర్ణించుకోలేకనే కేటీఆర్ విమర్శలు

- చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని హితువు
- ఇచ్చిన ప్రతీ హామీ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుంది
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల బ్యూరో/జనవరి-29(అక్షరం న్యూస్)

సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఓడిపోయామని జీర్ణించుకోలేక అహంకార మాటలు మాట్లాడుతున్నారని వాటిని మానుకోవాలని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ అన్నారు సోమవారం

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి తో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ నుండి బీఆర్ఎస్ గా మారినప్పుడే తెలంగాణ ప్రజల పేగు బంధం నుండి ఎప్పుడో దూరమయ్యారని. అధికారం కోల్పోయిన గాని అహంకారంగా మళ్లీ ఆరు నెలల్లో అధికారంలోకి వస్తానని విడ్డూరం..అని ఎద్దేవా చేశారు.తండ్రి చాటు బిడ్డగా రాజకీయాల్లోకి వచ్చినా నీకు మా రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు..-నేతన్న కార్మికుల కు రు 400 కోట్ల బకాయిలు పెట్టిన అసమర్థునివి అని సాక్షాత్తు మీ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ మంత్రిగా ఉండి సిరిసిల్ల మున్సిపాలిటీ కరెంట్ బిల్లు కూడా కట్టలేని దుస్థితికి తెచ్చావున్నారు... ఎన్నికల్లో ప్రజలు మీ పార్టీకి ఓటమి పాలు చేసిన. ఇంకా అధికారంలో ఉన్నానని అనుకొని అహంకార మాట్లాడడం సబబుకాదన్నారు..రాజన్న సిరిసిల్లజిల్లా అభివృద్ధి విషయంలో ఎవరు ఏలాంటి అపోహ పెట్టుకోవద్దు,అని, అభివృద్ధి ఎక్కడ ఆగదన్నారు,నేతన్నలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నేతన్నలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అన్నారు..మీరు అధికారములో ఉన్న-పది సంవత్సరాలలో వర్కర్ టూ ఓనర్ పథకం ఎటుపోయిందిఅని ప్రశ్నించారు కేవలం నేతన్నల ఓట్ల కోసం కొత్త డ్రామాలు మొదలుపెట్టారన్నారు.రాబోయే. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మీకు మళ్ళీ బుద్ధి చెప్తారన్నారు.శాసన సభ్యులుగా బీసీలు ఎస్సీలూ ఎన్నిక కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నాడనీ.. మా ఎమ్మెల్యేల పట్ల అవహేళనగా కేటీఆర్ మాట్లాడడం దుర అహంకారానికి.. దొర అహంకారానికి పరాకాష్ట.అన్నారు..ఇటీవలకరీంనగర్ లో జరిగిన టిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ సమావేశంలో కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడారన్నారు. .-హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేల తో సహా తనపై చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని.. ఎస్సీ, బీసీ సమాజానికి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. -10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా మీ తండ్రికి , మీకు జ్యోతిరావు పూలే వంటి మహనీయులు గుర్తుకు రాలేదా?..అని, అప్పుడు అసెంబ్లీ ఆవరణలో ఆ మహనీయుని విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు ఎమ్మెల్సీ కవిత కొత్త డ్రామాలు మొదలుపెట్టారన్నారు..-ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఇప్పటికే రెండు హామీలను అమలు చేస్తున్నామని అన్నారు.. పక్కన అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ జిల్లా నాయకులు సత్యనారాయణ గౌడ్ గడ్డం నరసయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత ప్రధాన కార్యదర్శి చందన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర దేవరాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి,, చొప్పదండి అధ్యక్షునిగా పిట్టల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నిక

సోమవారం జరిగిన మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికలు
అధ్యక్షునిగా పిట్టల వెంకటేష్ ఏకగ్రీవం
ఉపాధ్యక్షునిగా చీకట్ల వీరయ్య
ఎన్నికల అధికారి డి. రాజు ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ

చొప్పదండి /కరీంనగర్ ,జనవరి 29 (అక్షరం న్యూస్ )



మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి,, చొప్పదండి ( రి.నెం. కె. 681/2023 ) అధ్యక్షులు గా పిట్టల వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం రోజున ఎన్నికల అధికారి డీ. రాజు నిర్వహణ లో ఎన్నికలు జరిగాయి. ఈ యొక్క ఎన్నికల్లో అధ్యక్షులు గా పిట్టల వెంకటేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా చీకట్ల వీరయ్య, సెక్రెటరీ గా పిట్టల రాజ్ కుమార్, డైరెక్టర్ లుగా నూనె చందు,పిట్టల నర్సయ్య, పిట్టల అంజయ్య, చిల్ల కనుకయ్య,గణవేణి రాము, చిల్ల సంతోష్ కుమార్ లు ఎన్నికయ్యారు.

## ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలోని 1,096 పోలింగ్ కేంద్రాల పరిధిలో 9,72,868 మంది ఓటర్లు
- శాసనసభ ఎన్నికల ప్రక్రియ,నిర్వహణ తీరును అభినందించిన ఓటరు జాబితా పరిశీలకురాలు: బాలమాయా దేవి



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.29/ అక్షరం న్యూస్‌బీ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఓటరు జాబితా పరిశీలకురాలు బాలమాయా దేవి ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో రిటర్నింగ్ అధికారుల, సహాయ రిటర్నింగ్ అధికారులతో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం, ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె నియోజకవర్గాల వారిగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని 1096 పోలింగ్ కేంద్రాల పరిధిలో 9,72,868 మంది ఓటర్లున్నట్లు చెప్పారు. ఈ నెల 6వ తేదీ నుండి 22వ తేదీ వరకు ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలను స్వీకరించినట్లు చెప్పారు. అలాగే 20, 21 తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక క్యాంపుల్లో ఫారం 6-1149, ఫారం 7-382, ఫారం8.860 ధరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. జిల్లాలో మొత్తం ఫారం 6,7,8లకు 59658 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 47,612 దరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి కాగా, 4,454 దరఖాస్తులు తిరస్కరించారని, 7,589 దరఖాస్తులు విచారణ దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల 6వ తేదీ డేటా ప్రక్రియ పూర్తి చేసి 8వ తేదీన తుది ఓటరు జాబితా ప్రకటించనున్నట్లు చెప్పారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి సంబంధించి తుది ఓటరు జాబితా రూపకల్పన చేయనున్నట్లు ఆమె వివరించారు. ఓటరు జాబితా ప్రక్రియ రూపకల్పనపై నియోజకవర్గాల వారిగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.

### జిల్లాలో మరణించిన ఓటర్లును జాబితా నుండి తొలగింపుకు ఫారం.7 జారీ జిల్లా కలెక్టర్ : ప్రియాంక అల

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో మరణించిన ఓటర్లును జాబితా నుండి తొలగింపుకు ఫారం .7 జారీ చేస్తున్నామని చెప్పారు. నోటీసులు జారీ చేసిన 7 రోజుల తదుపరి తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మరణించిన వ్యక్తుల మరణ ధృవీకరణ అధారంగా మరణ ధృవీకరణ అందుబాటులో లేని సందర్భంలో కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని పరిగణలోకి తీసుకుని తొలగిస్తున్నట్లు వివరించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారణ చేపిస్తూ బద్రపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ రాంబాబు, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీఓలు శిరీష, మంగిలాల్, ప్రత్యేక ఉప కలెక్టర్ కాశయ్య, ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ రంగ ప్రసాద్, నియోజక వర్గ కేంద్రాల తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- మొదటి సంవత్సరం 10200 మంది, 2వ సంవత్సరం 9277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు...
- 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు..
- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 29/అక్షరం న్యూస్ :

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై విద్యా, రెవిన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెల 28వ తేదీ నుండి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్నాయని చెప్పారు. మొదటి సంవత్సరం 10200 మంది, 2వ సంవత్సరం 9277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరిక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 16 పోలీస్ స్టేషన్స్ లో ప్రశ్న పత్రాలను బద్రపరచనున్నట్లు చెప్పారు. 36 మంది ఛీఫ్ సూపరిన్టెండ్లు, 36 మంది శాఖాపరమైన అధికారులు, 13 మంది అదనపు పర్యవేక్షకులు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ఐదు కస్టోడియన్స్ నియమిస్తున్నట్లు చెప్పారు. 550 మంది ఇన్విజిలేటర్లుకు విధులు కేటాయించినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని చెప్పారు. సమీపంలోని జిరాక్సు కేంద్రాలను మూసివేయించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లుపై చెక్ లిస్టు తయారు చేయాలని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర వైద్యసేవలకు వార్డులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. సురక్షిత చల్లటి మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని, ఇతర డిపోల నుండి బస్సులు నడిపేందుకు ఆయా డిపో మేనేజర్లుకు లేఖలు వ్రాయాలని చెప్పారు. విద్యార్థులు బయాందోళనలకు గురికాకుండా, ధైర్యంగా పరీక్షలు వ్రాసేందుకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో ఎలాంటి సంఘటనలకు తావు ఇవ్వొద్దని చెప్పారు. పరీక్షలకు కొద్దిరోజుల సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని చెప్పారు. విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహిస్తూ సన్నద్ధం చేయాలని చెప్పారు. నూరుశాతం ఫలితాలు సాధించు విధంగా కృషి చేయాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో విధులు కేటాయించిన సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూలు తయారు చేయాలని ఆర్ ఐఓ సులోచనారాణికి సూచించారు. విధులు కేటాయించిన సిబ్బదికి డ్యూటి పాసులు జారీ చేయాలని, పాసులు లేని వ్యక్తులను ఎట్టిపరిస్థిల్లో కేంద్రాల్లోకి అనుమతించొద్దని చెప్పారు. విద్యార్థులు కానీ, విధులు నిర్వహించే సిబ్బంది కానీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలాక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిశిత పరిశీలన తదుపరి పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డిఆర్ఓ రవీంద్రనాథ్, డిపిఓ రమాకాంత్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డీఈఓ వెంకటేశ్వరా చారి, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులపై చూపుతున్న వివక్ష, సాంఘిక దూరచారాలను రూపుమాపాలి

- జనవరి 30 నుంచి ఫిబ్రవరి 15 వరకు కుష్టు వ్యాధిపైన అవగాహన సదస్సులు
- కుష్టు రహిత సమాజం కోసం ప్రజలు భాగస్వామ్యులవ్వాలి డిఎం.హెచ్.ఓ డా.జేవీఎల్ : శిరీష



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.29/ అక్షరం న్యూస్‌బీ కుష్టు రహిత సమాజం కోసం ప్రజలు భాగస్వామ్యులవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జేవీఎల్ శిరీష పిలుపునిచ్చారు. 14రోజుల పాటు కుష్టు వ్యాధి నిర్ములన అవగాహన కార్యక్రమాన్ని పురస్కరిం చుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎం.హెచ్.ఓ శిరీష మాట్లాడుతూ మహాత్మా గాంధీ కుష్టు వ్యాధిగ్రాస్తులకు చేసిన సేవలను కొనియాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు నిర్ములణ దినోత్సవంతో పాటు, 14రోజుల పాటు కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సులను జనవరి 30 నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. కుష్టు వ్యాధి గ్రస్తులు సాంఘిక వివక్ష మరియు గౌరవ భంగంలను రూపు మాపడమే లక్ష్యంగా పని చెయ్యాలని కోరారు. కుష్టు వ్యాధిని నిర్మూలించడంలో అందరు చేతులు కలపి కుష్టు వ్యాధిగ్రాస్తులపై చూపుతున్న వివక్ష, సాంఘిక దూరచారాలను రూపుమ పాలని పిలుపునిచ్చారు. కుష్టు వ్యాధిగ్రాస్తుల గుర్తింపులో అందరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో చేసిన కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యకర్మములో 32 మంది వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికీ కావలసిన మందుల పంపిణి చెయ్యడం జరిగిందన్నారు. జిల్లా ఏర్పడిన దగ్గర నుండి 471గురిని గుర్తించి వారికి బహుళ ఔసాధ చికిత్స అందించడం ద్వారా వారు వ్యాధినుంచి విముక్తి పొందారని పేర్కొన్నారు.

### కుష్టు వ్యాధి నిర్ధారణను నిర్యక్ష్యం చేయడం వలన అంగవైకల్యం వచ్చే అవకాశం ఉంది

కుష్టు వ్యాధి వలన వచ్చిన అంగవైకల్యాల గలవవారికి ఎం.సి.ఆర్ మైక్రో సెల్లులర్ చెప్పులు మరియు సెల్ఫ్ కేర్ కిట్స్ లను 43మందికి అందించడం జరిగిందని, కుష్టు వ్యాధి ముఖ్యంగా చర్మము మరియు నరములకు సోకుతుందని, ఈ వ్యాధి మైక్రో బాక్టీరియా లేప్రే ద్వారా సోకుతుందని, శరీరంపై రాగి లేదా పాలిపోయిన రంగులో స్పర్శను కోల్పోయినా మచ్చలు ఉడడం, కళ్ళు చేతులలో తిమ్మూరులు, నరాలందు నొప్పిగా ఉండే లక్షణాలు ఉంటాయి, కుష్టు వ్యాధిగా అనుమానించి ఈ నిర్ధారణను నిర్యక్ష్యం చేయడం వలన అంగవైకల్యం వచ్చే అవకాశం ఉనందున ఈ లక్షణాలు ఉన్నవారు దగ్గరలో ఉన్న మీ ఆరోగ్య కార్యకర్తను కలిసి మీకు తగిన సూచనలు ఇచ్చి ఒకవేళ కుష్టువ్యాధి సోకి నట్లైతే మీకు ఉచితంగా బహుళ ఔషధ చికత్సను అందించడం జరుగుతుందని వివరించారు. వ్యాధి తీవ్రతను బట్టి ఆరు నెలలు గాని సంవత్సరం పాటు ఉచితంగా మందులను మీ ఇంటికి తీసువచ్చి ఇవ్వడం జరుగుతుందని .కుష్టు వ్యాధి వలన వచ్చిన అంగవైకాలయమునకు సదరన్ క్యాంపుల ద్వారా వికలాంగుల ధ్రువీకరణ పత్రము పొందిన యెడల వారికి పెన్షన్ రావడం జరుగుతుందని వివరించారు. ఇప్పటివరకు 80మంది ఈ అవకాశాన్ని వినియోగించు కున్నారని, ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ పారామెడికల్ అధికారులు జరిగే గ్రామసభలను పర్యవేక్షణ చేస్తారని, ప్రతి రెవెన్యూ గ్రామాలందు గ్రామసభలలో, పాఠశాలలో మరియు కళాశాలల్లోను కుష్టు వ్యాధిపైన అవగాహన కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 15 వరకు జరుగుతుందని, జిల్లాలోని మెడికల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా భాగస్వాములై కుష్టు రహిత సమాజం నిర్మిచాలని డిఎం.హెచ్.ఓ శిరీష పిలుపునిచ్చారు.

# పద్మభూషణ్ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలిపిన నంది సంపత్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 20(అక్షరం న్యూస్) 26 జనవరి సందర్భంగా పద్మభూషణ్ అవార్డు గెలుచుకున్న చిరంజీవికి సోమవారం తన స్వగృహానికి వెళ్లి పూలవకేజీ శుభాకాంక్షలు తెలిపిన సంపత్ నంది పద్మభూషణ్ అవార్డుకు శుభాకాంక్షలు తెలిపిన సంపత్ నంది సొంత గ్రామం ఓదెల గ్రామానికి చెందిన సంపత్ నంది చిన్ననాటి స్నేహితులు గడిగొప్పుల సంతోష్ అల్లంకి శశి మూర్తి డాక్టర్ భీష్మాచారి డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రసాద్ శంకర్ మాటేటి రాజు ఆనందం వ్యక్తం చేశారు సీమ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగిన సంపత్ నందికి కూడా పద్మభూషణ్ అవార్డు రావాలని కోరుకున్నారు

## ఉత్తమ రికార్డ్అసిస్టెంట్ ఆరిఫ్ కు ఘనంగా సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 29/అక్ష రంన్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భం గా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జి ల్లా స్థాయిలో ఉత్తమ రికార్డ్ అసిస్టెంట్ గా ఎంపికై ప్రశంసాపత్రాన్ని అందుకున్న ము హమ్మద్ ఆరిఫ్ ను జూనియర్ కళాశాల ప్రి న్సిపల్ సిహెచ్ హేమచంద్ర కళాశాల సీని యర్ అసిస్టెంట్ శ్రీనివాస చారి అధ్యాపక బృందంతోకలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ హేమచందర్ మాట్లాడుతూ కళాశాలలో రి కార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ ఆరిఫ్ ఉత్తమ ఉద్యోగిగా ఎం పికై ప్రశంసాపత్రాన్ని అందుకొని రావడం ఎంతో సంతోషంగా ఉందని కళాశాలకు చెందిన ఇతర సిబ్బంది కూడా భవిష్యత్తు లోఇదే స్ఫూర్తితో అంకితభావంతో పనిచేసి రాష్ట్రస్థాయిలో కళాశాలకు పేరు ప్రఖ్యాత లు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కళాశాలకు చెందిన బోధనబో ధనేతర సబ్బంది తదితరులు పాల్గొన్నారు

## "దానాలన్నింటిల్లో కెల్లా విద్యా దానం మిన్న జె.ఐ.హెచ్ సభ్యులు ఎస్. కె.అబ్దుల్ బాసిత్

- ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నెల రోజుల పాటు అల్పాహారం పంపిణీ



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.29/ అక్షరం న్యూస్బీ దానాలన్నింటిల్లో కెల్లా విద్యా దానం మిన్న అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. స్థానిక బూడిద గడ్డ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం పూట నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులకు నెల రోజుల పాటు అల్పాహారం అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చదువు సంస్కారం నేర్పుతుంది. మంచి చెడుల విచక్షణ తెలియజేస్తుంది, అందుకే అన్ని దానాల్లో కెల్లా విద్య దానం మిన్న అని అన్నారన్నారు. దేవుడు మనకు ఇచ్చిన దానిలో కొంత మన చుట్టూ ఉన్న వారి అవసరాలను తీర్చే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. దాతల సహకారంతో జమాతే ఇస్లామి హింద్ గత పదిహేను సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అవసరాలను తీర్చే ప్రయత్నం చేస్తుందని వివరించారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి మన జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధుర వాణి మాట్లాడుతూ ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రతి రోజూ సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, అందుకు సాయంత్రం పూట నెల రోజుల పాటు అల్పాహారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దాత గౌరు వెంకటేష్ మాట్లాడుతూ, మన సంపాదనలో కాస్త సాటి వారికి సహాయం చేయాలనే ఆలోచనతో విద్యార్థులకు ఇలా సేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గౌరు భరత ,కాంతి రేఖ, గౌరు సాన్వీ, కౌలీనీ, టీచర్లు దస్తగిరి, తారచంద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంలపైఓటర్లకుఅవగాహనతప్పనిసరి

- ఎల్లారెడ్డి తహసిల్దార్: మహేందర్ కుమార్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ జనవరి 29/అక్ష రంన్యూస్: ఈవిఎంలపై ఓటర్లకు అవగాహ న తప్పనిసరిగా ఉండాలని ఎల్లారెడ్డి తహ సిల్దార్ మహేందర్ కుమార్ అన్నారు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు సోమవారం తహ సిల్దార్ కార్యాలయంలోఈవిఎం వివిప్యాట్ లపై అవగాహన కేంద్రాన్ని ప్రారంభించారు ఓటు ఏ విధంగా వేయాలో ప్రజలకు అవ గాహన కల్పించేందుకు ఈ కేంద్రాన్ని ప్రారం భించినట్లు ఆయన తెలిపారు మండల కేంద్రానికి చెందిన ప్రజలందరూ స్వచ్ఛందంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సంగమేశ్వర్ సీనియర్ అసిస్టెంట్ వాణి గిర్దావర్ శ్రీనివాస్ సిబ్బంది శ్రీకాంత్ తదితరులు వివిధ పార్టీల నాయకులు గ్రా మస్తులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన ...ప్రజా నాయకుడు నాగ సీతారాములు





- టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు
- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు జన్మదిన వేడుకల... సందడి

భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ జనవరి.29/ అక్షరం న్యూస్ బీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ ఎన్నికలు ఏవైనా ముందుండి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై అహర్నిశలు కృషి చేసే జనం మెచ్చిన ...ప్రజా నాయకుడు నాగ సీతారాములు అని అని కొత్తగూడెం పట్టణ ప్రముఖులు ఉద్ఘోదించారు. సోమవారం టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు జన్మదినం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అభిమానులు ,పట్టణ ప్రముఖుల నాగసీతారాములు ను కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చుంచుపల్లి మండల విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తూము చౌదరి గజమాల, శాలువాలతో నాగ సీతారాములని సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల, శ్రేయోభిలాషుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవులు ఆశించకుండా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ కోసం ఏమి ఆశించకుండా పనిచేసిన నాగ సీతారాములు ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ,ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవలందించాలని కోరారు.ఈ పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో నాగేంద్ర త్రివేది, పెద్దబాబు,చీకటి కార్తీక్, సుందర్ లాల్ కోరి, అయూబ్ ఖాన్, గౌస్, పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, కుంచెం వెంకటేష్,జోసఫ్,మాధవ్, ఐఎన్టీయూసీ నాయకులు పితాంబరం, ఎం.డీ.రజాక్, ప్రభాకర్, సోమిరెడ్డి, జెల్లి కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### శక్తి సూపర్ షి పోస్టర్ విడుదల చేసిన టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు

బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ యొక్క ఆలోచనలకు రూపుదాలుస్తూ ఏర్పడిన యువజన కాంగ్రెస్ మహిళా విభాగం శక్తి సూపర్ షి మహిళలు రాజకీయాల్లో రాణించాలని, మహిళా మణులు స్వయం శక్తితో ముందుకు రాగలరని ఏర్పడిన మహిళా విభాగమైన సూపర్ శక్తి షి సంబంధించిన పోస్టర్ ను టీపీసీ సభ్యులు నాగ సీతారాములు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్ శక్తి షి కోఆర్డినేటర్ కంది హైమావతి తో కలసి విడుదల చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సరికొండ రమణమ్మను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్

ఖమ్మం/తల్లాడ జనవరి 29 (అక్షరం న్యూస్):

తల్లాడ పట్టణానికి చెందిన మట్టమ్మ హోటల్ నిర్వాహకురాలు సరికొండ రమణమ్మని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సోమవారం పరామర్శించారు. ఇటీవల ఆమె కాలుకు గాయం కావడంతో ఆరోగ్యం బాగాలేదని తెలుసుకొని, రమణమ్మని కలుసుకొని ఆమెతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి, వీరారెడ్డి, నాయకులు వడ్డే రామారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, వెమిశెట్టి నాగన్న, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీనివాసరావు, కేతేపల్లి భాస్కరరావు, బొడ్డు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కాపా మహేష్, రవీందర్, ముత్తారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గానికి ఘన సన్మానం



ఓదెల/ పెద్దపల్లి జనవరి 20(అక్షరం న్యూస్) పెద్దకొమిర గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శి వార్డు సభ్యులకు ఘనంగా శాలువతో సన్మానం చేసి సీల్డ్ లను అందించారు అనంతరం సర్పంచ్ ఉమామహేశ్వరి ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ గత గడిచిన ఐదు సంవత్సరాలు నుండి గ్రామం యొక్క అభివృద్ధి పనుల కోసం నిరంతరం సహాయ సహకారాలు అందించిన వార్డ్ సభ్యులందరికీ మరియు పంచాయతీ కార్యదర్శి మరియు కారోబారి మరియు గ్రామ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించారని ప్రతి అభివృద్ధి పథకంలో మీ ప్రోత్సాహం ఎంతో మమ్మల్ని ముందుకు నడిపించిందని మీ సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామం వైపు నడిపించగలిగామని ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రత్యేక అభినందనలని అన్నారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించినందుకు గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు గ్రామ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు కార్యక్రమంలో సర్పంచ్ ఉమామహేశ్వరి ప్రేమ్ సాగర్ రెడ్డి ఉప సర్పంచ్ గోలిలింగారెడ్డి వార్డు సభ్యులు పని మాధవి సుదర్శన్ శ్రీమంతుల భారతి వీరబ్రహ్మం రాచర్ల వసంత సారయ్య జక్కుల మల్లయ్య కార్యదర్శి మధు కిరణ్ కారోబారి పోలోజు సత్యనారాయణ చారి గ్రామ పంచాయతీ సిబ్బంది లవన్ కుమార్ పంప్ ఆపరేటర్ తిరుపతి రాజలింగు

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

- సి ఐ సధన్ కుమార్



రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్ /జనవరి - 29(అక్షరం న్యూస్)

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని రూరల్ సి ఐ సధన్ కుమార్ అన్నారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలుసుకొని ముస్తాబాద్ మండలం లోని మోహిని కుంట గ్రామంలో పిట్టల కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం తో వాటిని ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు,శ్రీనివాస్, ఎస్ ఐ శేఖర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేసోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో మక్కాన్సింగ్కు ఘన సన్మానం



జ్యోతి నగర్ జనవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ బసంత్ నగర్ కేసోరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కు ఘనంగా సత్కరించారు. అనంతరం మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతు కార్మికుల శ్రేయస్సు కోసం ఎల్లవేళల అండగా ఉంటానని అదే విధంగా రిటైర్మెంట్ వయసును 50 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచే దిశగా అధికారులతో మాట్లాడతాను గతంలో ఫిఫ్త్ గ్రేడ్ కాంట్రాక్ట్ కార్మికులకు రాజ్ ఠాకూర్ ఇ ప్పించిన విషయం మర్చిపోవద్దు అని తెలియజేశారు అదేవిదంగా పి ఎఫ్ రాజ్ ఠాకూర్ ద్వారా అందరికి లబ్ధి చేయకురింది తప్ప ఏ ఒక్క కార్మికులకు కార్మిక కుటుంబానికి నష్టం చేయలేదు. ఈ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల అన్యాయాలపై న్యాయం కోసం పోరాడిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసు కేశవరం సిమెంట్ ఫ్యాక్టరీ బంద్ అయినట్లయితే 2000 కుటుంబాలకు నష్టం జరుగుతుంది ఈ నష్టం జరగదు కార్మికులు బాధపడకు ఇబ్బందుల గురికాకు కాకూడదు అనే విషయం దృష్టిలో పెట్టుకొని కార్మికుల పక్షాన సమస్య వచ్చినప్పటికీ ప్రతిసారి పోరాడుతూ ముందుకు వెళ్తా ఉన్నా ఈ పోరాటం చూసి మరి ఈరోజు గుర్తించి నిన్ను రామగుండం ఎమ్మెల్యే గారు గెలిపియడం జరిగింది కార్మిక బంధువులకు కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరు కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ కార్మికులకు కార్మికుల కుటుంబ సభ్యులకు కంటి రిప్ప చూసుకుని బాధ్యత మీ ఇంటి కొడుకుగా మీ బిడ్డగా నేను ఉన్న అధర్య పడద్దు ధైర్యంగా ఉండండి పర్మిట్ ఉద్యోగాల విషయంలో కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాల విషయంలో ఎవరు కూడా లంచలు ఇవ్వద్దు ఎవరైతే లంచాలు అడుగుతారో మాకు తెలియచేయండి వాళ్లకు జైలుకు పంపించే కార్యక్రమం పూర్తిస్థాయిలో నేను చేస్తాను అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ ముక్కల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పర్వవేణి శ్రీనివాస్, కేసోరామ్ సిమెంట్ జనరల్ సెక్రటరీ దాడి మహేష్, కాంగ్రెస్ నాయకులు నాగునూరి రమేష్, ఉరిమెట్ల రాజలింగు, మేకల నరసయ్య, పొన్నం సత్తయ్య, రావుల నారాయణ, సిమ్లా టైలర్ అధిక సంఖ్యలో కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 31న పాలేరులో మంత్రి పొంగులేటి పర్యటన..

ఖమ్మం/ తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్)



ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత ఉదయం పది గంటలకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలోని బురేన్ గుట్ట తండా టూ గోరిలపాడు తండా వరకు, రాజుపేట, పెరికసింగారం, ఆర్ అండ్ బీ రోడ్డు టూ గోరిలపాడు తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారన్నారు. అదేవిధంగా కూసుమంచిలో హెరీమియోపతి వైద్యశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన, లింగారం తండా జీపీ బిల్డింగ్ శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పొంగులేటి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## నిరుపేదకుటుంబాలనుఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న ఎమ్మెల్యే

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 29/అక్ష రంన్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్ ఎ ల్ ఎ మదన్ మోహన్ రావు నిరుపేదకు టుంబాలను ఆపద్బాంధవుడిలా ఆదుకుం టున్నారుఎల్లారెడ్డినియోజకవర్గంలోని గాం ధారి మండలం గండిపేట గ్రామానికిచెందిన కృష్ణమూర్తి 2009 వ సంవత్సరంలో ప్రమా దానికి గురై తన రెండు కాళ్ళలో స్పర్శను కోల్పోయారు ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పా ర్టీ నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ రా వు దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన వెంట నే స్పందించి అతన్ని పరామర్శించి ప్రభు త్వం తరఫున కావలసిన వైద్య సదుపా యాన్ని కల్పించి ఆపరేషన్ జరిగేలా ఏర్పా ట్లు చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# వడ్డె ఓబన్న విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ





రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/జనవరి-29(అక్షరం న్యూస్)ముస్తాబాద్

మండలం గూడెం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం వడ్డెర సంఘం అధ్యక్షులు ఓల్లెపు రాజలింగం ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వడ్డెర జిల్లా నాయకులు సూర దేవరాజ్. జెడ్పిటిసి గుండం నరసయ్య గ్రామ సర్పంచ్ సరిత శ్రీనివాసరావు గ్రామ ప్రజాప్రతిని పాల్గొనగా వడ్డెర ఓబన్న విగ్రహా ఏర్పటుకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వడ్డెర జిల్లా నాయకులు సుర దేవరాజు మాట్లాడుతూ. వడ్డెర ఓబన్న విగ్రహాలను ప్రతిష్టించుకుని ఆయన ఆశయాలను స్ఫూర్తిని ముందు తీసుకువెళ్లాలని వడ్డెర మన హక్కుల కోసం కలిసికట్టుగా ఉండి సాధించుకోవాలని రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే ఓబన్న ఆశయాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వ్యక్తిగత సైనికునిగా ఉండి, బ్రిటీష వారిపై జరిపిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఓబన్న పోరాటస్ఫూర్తితో వడ్డెర్లు ఐక్యమత్యంగా ఉండాలన్నారు.వడ్డెర సంగం మండల అధ్యక్షులు కొమురయ్య .ఓల్లెపు రాజలింగం. సూరా రమేష్. శివరాత్రి ఎల్లయ్య గండికోట రాజు కొమెరే దేవేందర్. కుడుదల అంజయ్య. గోగుల రమేష్. ఎంపీటీసీ శ్రీధర్. మాజీ ఎఎం సి చైర్మన్ అంజన్ రావు బొంపల్లి సురేందర్ రావు గంరావుపేట బాలమల్లు. వడ్డెర కుల బాంధవులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇంగ్లీష్ భాషా పట్టు సామాజిక అంశాల పై( స్పెల్ విజార్డ్) పోటీలు




రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-29(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల జిల్లా పరిషత్ బాలుల పాఠశాలలో మండల స్థాయి స్పెల్ విజార్డ్ ,స్కిట్ డ్రామా పోటీల్లో ముస్తాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభ పాట వాలను ప్రదర్శించారు ఈ పోటీలలో.సామాజిక అంశాలు యినా పర్యావరణం,పై కుటుంబం లో చదువు కొక పోవడం పై.ఆధునిక ప్రపంచంలో సెల్ ఫోన్ వినియోగం పై విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో ఆవునూరు పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలువగా కేజీబీవీ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు దిక్సూచిగా నిలవాలని వారు అభిప్రాయపడ్డారు అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు ఈ కార్యక్రమానికి విద్యార్థులకు భోజన సదుపాయాన్ని ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు ఏర్పాటు చేయడంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ బాలుల పాఠశాల బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రాజిరెడ్డి అంబటి రవీందర్ కన్వీనర్ లు. బాల్ లింగం. కె విశ్వనాథ్. ఉపాధ్యాయులు గణేష్ హలీముద్దీన్,ఆనందం ఉపాధ్యాయుని లు . విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ మాజీ మంత్రీ కేటీఆర్ ఇలాక బీఆర్ఎస్ పార్టీ బిగ్ షాక్....

### పార్టీకి రాజీనామా చేసిన జడ్పీటీసీ ,సర్పంచులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-29(అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల ఎం ఎల్ ఏ, కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ పార్టీ నేతలు గుడ్ బై చెబుతున్నారు ముస్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మూకుమ్మడిగా రాజీనామాలు చేయడం మండలంలో చర్చనీయంగా మారింది. గులాబీ పార్టీ అవినీతి పాలన కేటీఆర్ తమను గుర్తింపు చేయకపోవడం,పై నిరసనగా ముస్తాబాద్ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, మండల సర్పంచుల ఫోరం మండల కన్వీనర్ కలకొండ కిషన్ రావు, వెంకట్రావుపల్లె సర్పంచ్ అగ్రహారం లక్ష్మణ్, మొర్రాపూర్ తండ సర్పంచ్ భూక్య దేవేందర్, ఆవునూర్ సర్పంచ్ బద్ధీ కల్యాణి భానుంచదర్, సెవాలాల్ తండా సర్పంచ్ లకావత్ శ్రీనివాస్, గోపాల్ పల్లే సర్పంచ్ జగ్గ నరేశ్, మాజీ జెడ్పీటీసీ మేరుగు యాదగిరి గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్నేని అంజన్ రావు, మాజీ సర్పంచుల తో పాటు మండలానికి చెందిన సుమారు యాభై మందివరకు నాయకులు, కార్యకర్తలు గులాబీ పార్టీకి, సభ్యత్వలకు రాజీనామాలు చేశారు. జ్పెడ్పీటీసీ రాజీనామ పత్రాన్ని ప్రధాన కార్యాలయానికి ఫ్యాక్స్ ద్వారా పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు, సముచిత న్యాయం లేకపోవడం, కేటీఆర్ గుర్తించక పోవడంతోనే మూకుముడి రాజీనామాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరిని కలుపుకొని పోవాల్సింది పోయి ఒకరిద్దరికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. పైగా మిగిలిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇలాంటి విధానాలు నచ్చకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు తాము చేసిన పనుల వల్ల ముస్తాబాద్ నాయకులకు గుర్తింపు వచ్చింది.. కానీ అహర్నిశలు శ్రమించిన తాము మాత్రం గుర్తింపునకు నోచుకోలేకపోయామనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా భరించామని చెప్పారు. అయితే ఆత్మాభిమానాలను తాకట్టు పెట్టి అగౌరవపడుతూ ముందుకు సాగలేకపోతున్న తరుణంలో ప్రస్తుతానికి పార్టీ సాధారణ క్రియాశీల సభ్యత్వాలకు రాజీనామా చేస్తున్నామని తెలిపారు. రాజీనామాలు కేసీఆర్ కు పంపిస్తామని ప్రకటించారు.. ఐదు సంవత్సరాల పదవికాలంలో జెడ్పీటీసీ, సర్పంచులకు కేటీఆర్ గౌవరం ఇవ్వలేదని... గ్రామాల అభివృద్ధి కి సైతం నిధులు మంజూరీ ఇవ్వక అనేక ఇబ్బంధులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండ కేటీఆర్ తన బంధువులు, దగ్గరివారికే అధిక ప్రాదాన్యత కల్పిస్తున్నాడని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేకపోవంతో పార్టీకి రాజీనామాలు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి నేతృత్వంలో , మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్ష్యంలో సుమారు వెయ్యి మందితో కలసి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నమనేని సుధాకర్ రావు, నారాయణ రావు, బంజార సంఘం జిల్లా అధ్యక్షులు భూక్య గురుబాబు, మాజీ సర్పంచ్ లు అనిల్, రాజేందర్ రావు, కంచర్ల రాజలింగం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి ఈఎస్ఐ డిస్పెన్సరీని 100 పడకల ఆసుపత్రిగా మార్చండి



జ్యోతి నగర్ జనవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యస్

ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ లో ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ నీ వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని ఎన్టిపిసి రామగుండం ఇన్చార్జ్ డాక్టర్ డాక్టర్ రజిత ని కాంగ్రెస్ నాయకుడు అహ్మద్ బాబా సమర్పించారు. స్థానిక ఎమ్మెల్యే ముఖాన్సింగ్రాజ్ ఠాకూర్ ఇక్కడి ఈఎస్ఐ డిస్పెన్సర్ని సందర్శించడం జరిగినది ఆయన సలహా మేరకు ఈఎస్ఐ ఎన్ టి పి సి డిస్పెన్సరీ నందు హాస్పిటల్ నెలకొల్పే విధముగా కడి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా స్థానిక మరియు ఎన్టిపిసి డిస్పెన్సరీ పై ఆధారపడి ఉన్న 1,50,000 మంది కార్మిక కుటుంబాలకు అందుబాటులోకి ఈఎస్ఐ స్టేట్ హాస్పిటల్ ని 24 గంటల వైద్య నిపుణులతో వైద్యాన్ని అందించే విధంగా తన వంతు సహకారము కచ్చితంగా ఉంటుందని మరియు ఇటువంటి సౌకర్యాన్ని కార్మికుల పక్షాన కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ గారి పూర్తి సహకారముతో ఒక కార్మికు నాయకునిగా నాకు అప్పజెప్పిన బాధ్యతలో భాగంగా ఈ రోజున కాంగ్రెస్ పార్టీ కార్మిక నాయకుడిగా డాక్టర్ రజిత గారిని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగినది అని తెలిపారు. గతంలో కూడా ఈఎస్ఐ డైరెక్టర్ సికింద్రాబాద్ గారికి మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీ సెక్రటేరియట్ హైదరాబాద్ వారికి మెమోరాండం ఇవ్వడం జరిగినది సిర్పూర్ కాగజ్ నగర్ లో కేవలము 7300 ఐపీ లకు 24 గంటల వైద్య సహాయం ఈఎస్ఐ ఆసుపత్రి ద్వారా కలుగుతుంది ఇక్కడి పరిస్థితి 36వేల ఐపీలు వారికి సంబంధించిన కుటుంబాలు 150000 మందికి మాత్రము ఈఎస్ఐ ఆసుపత్రి లేదు ఇంత దయనీయమైన పరిస్థితి ఇక్కడి ఈఎస్ఐ డిస్పెన్సరీ కలిగి ఉంది ఎన్ టి పి సి ఈఎస్ఐ డిస్పెన్సరీ కి ఇన్సూర్డ్ పర్సన్స్ దూర దూరాన అంటే కరీంనగర్ వేములవాడ సిరిసిల్ల మంథని బసంత్ నగర్ మంచిర్యాల నిర్మల్ జైపూర్ ఇందారం మొదలగు ప్రాంతాల నుండి కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎన్ టి పి సి డిస్పెన్సరీకి వైద్య నిమిత్తము వస్తారు వారు ఎన్నో రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు ఇంత దూరం కేవలం రిఫరల్ కై హైదరాబాదు వెళ్లటానికి రిఫరల్ తీసుకోవడానికి మాత్రమే ఈఎస్ఐ ఎన్టిపిసి డిస్పెన్సరీ పనిచేస్తుంది కేవలం ఓపి మాత్రమే స్థానిక డాక్టర్ గారి ప్రిస్క్రిప్షన్ ద్వారా మందులు మాత్రమే ఇస్తారు స్థానిక ఎన్టిపిసి డిస్పెన్సరీ నందు రోజుకు కనీసం 150 నుండి 200 ఐపీ లు ఓపి తీసుకుని వారి ఇబ్బందులను డాక్టర్ గారి ద్వారా మందులు తీసుకుంటున్నారు గతంలో వంద పడకల ఆసుపత్రి 2018 సంవత్సరమున ఈఎస్ఐ స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ వారి సహకారంతో శాంక్షన్ అయింది కానీ 2024వ సంవత్సరం వచ్చింది కానీ ఇంతవరకు ఆసుపత్రి అందుబాటులోకి రాలేదు ఇప్పటికీ ఐదు సంవత్సరములు దాటిపోయింది అందుకని స్థానిక కార్మిక కుటుంబాలకు మరియు దూరప్రాంత కార్మిక కుటుంబాలకు ఒక ఈఎస్ఐ స్టేట్ గవర్నమెంట్ హాస్పిటల్ ని ఎన్ టి పి సి రామగుండం నందు త్వరగా సాంక్షన్ చేయగలరని మనవి చేస్తున్నాము ఈ మెమోరాండం ని డైరెక్టర్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్ సికింద్రాబాద్ వారికిని మరియు జాయింట్ డైరెక్టర్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్ వరంగల్ గారికి ఇంకనూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్ లేబర్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్ తెలంగాణ సెక్రటరీ హైదరాబాద్ వారికి పంపమని చెప్పారు.

# బీమా చెక్కులను అందించిన మాజీ ఎమ్మెల్యే




హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 29 (అక్షరం న్యూస్):

భీమదేవరపల్లి మండలంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ బీమా చెక్కులను అందించారు. సోమవారం హనుమకొండ జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ తో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ బీమా చెక్కులను అందజేశారు. మండలంలోని మాణిక్యపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి నిరంజన్, వంగర గ్రామానికి చెందిన ఆశాడపు పరమేశ్వర్ ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల విలువ గల బీమా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు బి.ఆర్.ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, కండె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ స్థానిక అభ్యర్థిగా ఎంపీ బరిలో ఉంటాను

### టీపీసీసీ కార్యదర్శి గోమాస శ్రీనివాస్ వెల్లడి



జ్యోతి నగర్ జనవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీలో ఉంటానని స్థానిక ప్రజలు కార్మిక సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంఘాల నాయకులు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోమాస శ్రీనివాస్ కోరారు.,సోమవారం రామగుండం ఎన్టిపిసి లో పారిశ్రామిక ప్రాంత కార్మిక సంఘాల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,తోపాటు వివిధ అసోసియేషన్ల ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు, ఈ సందర్భంగా గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ టిక్కెట్ కోసం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారా అధిష్టానానికి దరఖాస్తు చేసుకుంటున్నానని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గ అభివృద్ధికి అనేక వనరులు కలిగి ఉన్న గడచిన 60 సంవత్సరాల నుండి స్థానికేతర అభ్యర్థి ఉండడంవల్ల ఏలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని అన్నారు,ఈసారి ఎన్నికల్లో స్థానిక అభ్యర్థికే టిక్కెట్ కేటాయించాలని కోరారు, పెద్దపల్లి ఎంపీ నియోజకవర్గ పరిధిలో ఫారెస్ట్ భూముల క్లియరెన్స్, సింగరేణి అభివృద్ధి, కార్మికుల సమస్యలు, కొత్త రైల్వే మార్గాలు, కేంద్ర విశ్వవిద్యాయాలు,నవోదయ స్కూల్స్ లాంటివి ఎన్నో అభివృద్ధి పనులు జరగాల్సి ఉందని అన్నారు, గోదావరి నది పరివాహక ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి స్థానికేతర ఎంపీలు ఉండడంవల్ల అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోతుందని అన్నారు ఇక్కడి నుండి ప్రతిసారి స్థానికేతరులకే టిక్కెట్లు ఇవ్వడం వల్ల ఈ నియోజకవర్గం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈసారి స్థానికునికి టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి బండారి కనుకయ్య రామ్ నారాయణ ముఖి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 29/అక్ష రంన్యూస్: ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వ సభ్య సమావేశాన్ని సోమవారం సంఘభవనంలో సొసైటీ అధ్య క్షుడు ఏగుల నర్సింలు అధ్యక్షతన నిర్వ హించారు ఇట్టి సమావేశంలో సొసైటీ కార్య దర్శి విశ్వనాథం అక్టోబర్ నవంబర్ డిసెం బర్ నెల 2023 సంవత్సరానికైన జమ ఖ ర్చుల పట్టికను సభ్యులకు చదివి వినిపిం చారు అనంతరం సొసైటీ అధ్యక్షుడు ఏగు ల నర్సింలు మాట్లాడుతూ గండిమాసాని పేట గ్రామ సొసైటీ గోదాంలో షట్టర్ల నిర్మా ణంతో పాటు నూతన సిసి రోడ్డు నిర్మాణా నికి అలాగే లింగారెడ్డిపేట సొసైటీ భవనా నికి ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు లక్ష్మపూ ర్ గ్రామంలో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్య ముగల నూతన గోదాం నిర్మాణానికిమాచా పూర్ లో 100టన్నులసామర్థ్యంగలనూత న గోదాంల నిర్మాణానికి పాలకవర్గం ఏకగ్రీ వంగాతీర్మానించి డిసిఓ తో పాటు పై ఉన్న తాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్ట ర్లు మర్రి సూర్య ప్రకాష్ పౌలయ్య వెంగళ బాలరాజ్ లక్ష్మణ్ బోండ్ల సాయిలు సుఖేందర్ రెడ్డి పార్ధ నారాయణ నర్ల నర్సింలు సొసైటీ సిబ్బంది మల్లేష్ సత్య నారాయణ సాయి బాబా తదితరులు పాల్గొన్నారు

# రేపు పాలేరులో మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం/తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత ఉదయం పది గంటలకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలోని బురేన్ గుట్ట తండా టూ గోరిలపాడు తండా వరకు, రాజుపేట, పెరికసింగారం, ఆర్ అండ్ బీ రోడ్డు టూ గోరిలపాడు తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారన్నారు. అదేవిధంగా కూసుమంచిలో హెరీమియోపతి వైద్యశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన, లింగారం తండా జీపీ బిల్డింగ్ శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పొంగులేటి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# ప్రజలు తీర్పు ఇచ్చి 60 రోజులు కాలే..!



ఎవరి కాలిగోటికి ఎవరు సరిపోతారో తెలుస్తది...

కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం కౌంటర్

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 29 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తీర్పు ఇచ్చి 60 రోజులు కాకముందే, మా నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని, ఎవరి కాలిగోటికి ఎవరు సరిపోతారో ముందు ముందు తెలుస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని పలు అభివృద్ధి పనులకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రి పొన్నం అనంతరం ముల్కనూరు లో మీడియాతో మాట్లాడారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 10 ఏళ్లుగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండగా, ప్రతిపక్షాలుగా అభివృద్ధి పై ప్రస్తావిస్తే పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించారని గుర్తు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మాట్లాడుతుండగా పక్కనే ఒక కుక్క మొరుగుతుంటే.. కుక్కల మొరగకుండా నోరు మూసుకోవాలని విషయాన్ని చమత్కరించారు. కేటీఆర్ వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఒక శాతం ఓట్ల తేడాతో ఓడిపోయామని, కెసిఆర్ మళ్లీ సీఎం అవుతాడు, కారు షెడ్డు కు పోలేదు అనడం విడ్డూరంగా ఉందన్నాడు. బి ఆర్ ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారని, వారి విషయం ఎవరు అడుగుతున్నారని ఆరోపించారు. రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఒక సంవత్సర కాలం పాలనలో హామీల అమలు గూర్చి ప్రతిపక్షాలుగా అడిగితే ప్రజలు సమర్ధించేవారని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు కాని హామీలు ఎన్ని ఉన్నాయో ఒకసారి గుర్తు చేసుకుంటే బాగుంటుందని స్పష్టం చేశారు.

# ఫిబ్రవరి రెండు నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్..



టోర్నమెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించిన రురల్ ఏసీపీ బస్వారెడ్డి, సిఐ రాజి రెడ్డి...

కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి జిల్లా క్రీడాధికారి తుంబురు సునీల్ రెడ్డి ...

ఖమ్మం/ తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి కేంద్రీయ విద్యాలయం రోడ్ లో పీఎస్ఆర్ యూత్ ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి 9వ తేది వరకు పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఇందుకు సంబంధించిన బ్రోచర్ ని ఆవిష్కరించారు .టోర్నమెంట్ నిర్వహణకు శ్రీకారం చుట్టిన మహేష్ ని పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు.

# పెద్దపల్లి బైపాస్ నిర్మాణానికి స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి టౌన్ జనవరి 29 అక్షరం న్యూస్

పెద్దపల్లి ప్రజల చిరకాల వాంఛ అయిన బైపాస్ నిర్మాణానికి పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామం నుండి మొదలుకొని అప్పన్నపేట గ్రామం వరకు అధికారులతో కలిసి అవసరమైన మేర స్థల పరిశీలించారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ యరమణ రావు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ అధికారులు ఆర్అండ్ బి అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు

# గాయత్రి డిగ్రీ పిజి కలశాలలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహణ

పెద్దపల్లి టౌన్ జనవరి 29 అక్షరం న్యూస్రోడ్ సేఫ్టీ మంత్ సెలబ్రేషన్ లో భాగంగా సోమవారం గాయత్రి డిగ్రీ పిజి కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు మరియు ఎస్సై దత్త ప్రసాద్ కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు పలు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది అనంతరం ఏసిపి మాట్లాడుతూ టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలు ఉపయోగించేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరని అని అన్నారు వెహికల్ ఇన్సూరెన్స్ మరియు పేపర్లు తప్పనిసరి అని ట్రాఫిక్ సిగ్నల్ అనుసరిస్తూ వాహనాలు నడపాలని టూవీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని మద్యం తాగి డ్రైవింగ్ చేయకూడదని ట్రిపుల్ రైడ్ చేయడం సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని అతివేగంగా వాహనాలు నడపకూడదని ప్రతి సంవత్సరం చాలా మంది నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారని వేగం కన్నా ప్రాణం మిన్న అని పలు విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా కళాశాల కరెస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వాహనాలు నడపాలని డ్రైవింగ్ లైసెన్స్ మరియు నియమ నిబంధనలు ప్రకారం వాహనాలు నడపాలని తెలియని వాళ్ళకి ట్రాఫిక్ రూల్స్ తెలియజేయాలని మన జీవితం చాలా విలువైనది దానిని అతివేగంగా వాహనాలు నడిపి ఇతరులకు గాని తమకు గానీ హాని చేసుకోకూడదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మరియు ప్రిన్సిపల్ జే.రవీందర్ లెక్చరర్స్ పాల్గొనడం జరిగింది.

## పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ నాయకులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 29 :** త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ స్టేషన్ఘన్పూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో గడప గడపకు తిరిగి గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎన్రోల్మెంట్ పై యువతి, యువకులకు అవగాహన కల్పించారు. అనంతరం పట్టభద్రులకు దరఖాస్తు ఫారాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గొల్లూరి పృథ్వీ, రంగోజు ఈశ్వరయ్య,రవీందర్ జి, గొల్లూరి ఏలియా, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యసాయ శాఖ పర్యవేక్షకులు అకాల మృతి

- నివాళులర్పించిన అధికారులు



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 29 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో, వ్యవసాయ శాఖ కార్యాలయ పర్యవేక్షకులుగా పనిచేస్తూ నగూరి సుధీర్ కుమార్ అకాల మరణం పొందారు. ఆయన మృతి పట్ల అధికారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన అకాల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## పెద్దపల్లి సిఐగా ఆర్ కృష్ణ బాధ్యతలు స్వీకరణ



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 29 అక్షరం న్యూస్:** పెద్దపల్లి సిఐ గా అర్. కృష్ణ పదవి బాధ్యతలు చేపట్టారు. పెద్దపల్లి సిఐ గా పని చేసిన బి అనిల్ కుమార్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా, లక్షెట్టిపేటలో సిఐగా పనిచేసిన ఆర్ కృష్ణను పెద్దపల్లి సిఐగా నియమిస్తూ ఐజిపి తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పెద్దపల్లి సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆర్ కృష్ణ సోమవారం మాట్లాడుతూ పెద్దపల్లి, ధర్మారం, బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన ఆయా పోలీస్ స్టేషన్లలో, లేదా నేరుగా సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. 24/7 పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటారని, అసాంఘిక కార్యక్రమాలు జరిగితే సంబంధిత పోలీస్ స్టేషన్లకు, 100 కు డయల్ చేయాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## తల్లాడ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కొండల్ రావు ..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్):** తల్లాడ నూతన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా బి. కొండల్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రఘునాథపాలెం లో ఎస్సైగా విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణను కాపాడుతానని వెల్లడించారు. మండలంలో ఎవరైనా పేకాట, జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకోనని హెచ్చరించారు. ప్రజలు ఎవరికి ఎటువంటి సమస్యలు వచ్చిన తనకు నేరుగా తెలియజేయాలన్నారు.

## పొంచి ఉన్న కరెంటు ప్రమాదం పట్టించుకోని అధికారులు



**ఓదెల/పెద్దపల్లి జనవరి 20 (అక్షరం న్యూస్):** ఓదెల మండల పరిషత్ కార్యాలయం సమీపంలో గ్రామీణ ఉపాధి హామీ కమిటీ హాల్ లో ప్రమాదంగా మారిన విద్యుత్ బోర్డులు ఓ అధికారి టేబుల్ పక్కనే కరెంటు బోర్డు ఓపెన్ చేసి ఉంచడం ప్రమాదానికి సాంకేతమ%శీ %గ్రామీణ ఉపాధి హామీ భవనంలో చేసిన కరెంటు వైరంగు ఎక్కడికి అక్కడ కరెంటు బోర్డులు షార్ట్ సర్క్యూట్ వల్ల మాడిపోయి విధులకు ఆటంకం కలుగుతుందని పలువురు ఆవేదన పడుతున్నారు ఓ అధికారి విధి నిర్వహణ టేబుల్ దగ్గర కరెంటు బోర్డు ఓపెన్ గా ఉంది విధుల నిర్వహణలో భాగంగా పొరపాటున బోటుకు చేయి తగిలితే పెద్ద ప్రమాదమే జరగవచ్చు ఇంత ప్రమాదం పొంచి ఉన్న అధికారులు స్పందించకపోవడం బాధాకము. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేసే కన్నా ప్రమాదం ఎక్కడుందో గుర్తించి దాన్ని మరమ్మతులు చేపిస్తే ప్రమాదాలు జరగవు అని ఇప్పటికైనా అధికారులు స్పందించి కరెంటు మరమ్మతులు చేయించి ప్రాణా నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు

## ఏసీబీ దాడుల్లో లంచం తీసుకుంటూ పట్టుబడిన రైటర్ కోటేశ్వరరావు..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 29 (అక్షరం న్యూస్):** ఖమ్మంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న కోటేశ్వరరావు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. సోమవారం ఓ వ్యక్తి నుండి 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. కోటేశ్వర్ రావు హెడ్ కానిస్టేబుల్(రైటర్) ను ఖమ్మం యూనిట్ ప్రభుత్వాసుపత్రి సమీపంలో పట్టుకున్నారు. 41ఏ సిఆర్పిసికి సేవ చేయడానికి, ఫిర్యాదుదారు బర్లె విష్ణు రాంచంద్రయ్యనగర్, ఖమ్మం నుండి లక్షన్నర డిమాండ్ చేసి రూ. 50వేలు లంచం తీసుకున్నాడు. అతని ఉదాహరణలో నుండి లంచం మొత్తం రికవరీ చేయబడింది. ఏవో యొక్క ఎడమ చేతి వేళ్లు, కాంటాక్ట్ భాగం అంటే ఏవో ధరించిన ప్యాంట్ యొక్క ఎడమ వైపు ముందు జేబు రసాయన పరీక్షలో సానుకూల ఫలితాన్ని ఇచ్చిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ఏదైనా ప్రభుత్వ సేవకుడు లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఏసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని ప్రజలను అధికారులు అభ్యర్థించారు.

# తెలంగాణలో అతి పెద్ద జాతర మేడారం సమ్మక్క సారక్క జాతర



**జనగామజిల్లా,జఫర్ గడ్,జనవరి29, అక్షరంన్యూస్ :** భారతదేశం సాంప్రదాయాలకు పుట్టినిల్లు, కలలకు కానాచి, భారతీయులు పండుగలను, జాతరలను,ఎంతో వైభవంగా జరుపుకుంటారు.భారతదేశంలోని అతిపెద్ద గిరిజన ఉత్సవం తెలంగాణలో జరుగుతుంది.కుంభమేళా తర్వాత అత్యధికంగా జనాభా వచ్చే జాతర "సమ్మక్క సారక్క జాతర" కేవలం మన తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి కూడా ప్రజలు అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడానికి వస్తారు. సమ్మక్క సారలమ్మ వైభవని చరిత్రను తెలుసుకునే ప్రయత్నం చేద్దాము.ఓరుగల్లు రాజ్యాన్ని 13వ శతాబ్దంలో కాకతీయులు పరిపాలిస్తున్నారు. మేడారం చుట్టు పక్క ప్రాంతం అంతా కాకతీయ రాజుల పాలనలో ఉండేది.చూడడానికి అడవి ప్రాంతమైన కరువు కాటకాలు సంభవిస్తే తినడానికి తిండి, తాగడానికి నీరు దొరికేవి కాదు.మేడారం ప్రాంతాన్ని పరిపాలిస్తూ కోయదొర ఉండేవాడు..ఆ రాజుకు పిల్లలు లేరు..దానితో అతను అతని భార్య పిల్లల కోసం అమ్మవారికి నాగేంద్రునికి, ఎన్నో పూజలు చేసి మా ఇంట్లో అమ్మవారిని పుట్టు అని వేడుకున్నారు.కోయదొర మిగతా కోయ ప్రజలతో అడవిలోకి వేటకు వెళితే పుట్టపై ఒక చిన్న పాప దొరికింది.ఆ పాప చుట్టు పులులు,సింహాలు, తిరుగుతున్నాయి. దానితో ఆ రాజు పొంగిపోయి ఆ పాపను ఇంటికి తీసుకొచ్చి "మాఘ పౌర్ణమి" రోజున సమ్మక్క అని పేరు పెట్టారు.సమ్మక్కను గ్రామానికి తీసుకువచ్చిన రోజు నుంచి ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు.సమ్మక్క తన దివ్యత్వాన్ని చూపిస్తూ ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలను, కష్టాలను అన్ని తొలగించి ప్రజలు ఆనందంగా ఉండేలా చూసుకునేది. సమ్మక్క కొన్నాళ్లకు దేవరగుట్ట పై నన్ను వదిలేయమని కోరింది.సమ్మక్క ఎంతో శక్తివంతురాలని గ్రహించిన ప్రజలు మారు ఆలోచించ కుండా దేవరగుట్టపై అమ్మవారికి అన్ని వస్తువులు కల్పిస్తూ జలకంబావితవ్వారు. దేవరగుట్టపై పంపించారు. కొంతకాలానికి పగిడిద్దరాజుకి ఇచ్చి సమ్మక్కను వివాహం చేశారు.తర్వాత వాళ్లకు ఒక కొడుకు ఒక కూతురు జన్మించారు.కుమార్తె సారలమ్మ, కుమారుడు జంపన్న ఎంతో పరాక్రమడు. సారలమ్మ ధైర్యవంతురాలు, సారలమ్మను గోవిందరాజుకి ఇచ్చి వివాహం చేశారు."కోయ పురాణంలో" సమ్మక్క సారలమ్మ కథను ఈ విధంగా చెప్పారు.ఇప్పుడు చరిత్రకారులు చెప్పిన విధానాన్ని చూద్దాము. కాకతీయ ప్రతాపరుద్రుడు ఓరుగల్లు ప్రాంతాన్ని పరిపాలిస్తున్నాడు. ప్రతాపరుద్రుడికి సామంత రాజుగా పగిడిద్దరాజు ఉండేవాడు.పగిడిద్దరాజు ప్రతాపరుద్రునికి ప్రతి సంవత్సరం కప్పం కట్టేవారు.కానీ కరువు కాటకాల వల్ల మేడారం ప్రాంతంలోని ప్రజలు కప్పం కట్టలేదు. దీనితో ఆగ్రహించిన ప్రతాపరుద్రుడు సైన్యంతో మేడారం పై దాడి చేశాడు. కాకతీయ సైన్యం మేడారంలో చొరబడాలంటే కన్నెపల్లి ముఖ్యమార్గం సారక్క, గోవిందరాజు కాకతీయులను ఎదిరించి వీర పోరాటం చేశారు. కానీ వారిని నిలువరించలేకపోయారు. వీర పోరాటం చేసి ప్రాణాలను కోల్పోయారు.సారక్క, గోవిందరాజు మరణ వార్త విన్న జంపన్న, కాకతీయ సైన్యాన్ని పూర్తిగా తుద ముట్టించాలని సంపెంగ వాగు దాటకుండా ఆపాలని ఆదివాసుల తెగతో కాకతీయ సైన్యంపై తిరుగుబాటు చేశాడు.కానీ కాకతీయ సైన్యం చేతులు గాయపడి కాకతీయ సైన్యం చేతిలో చావడం ఇష్టం లేక సంపంగ వాగులో దూకి ప్రాణాలు అర్పించాడు.వాగు దాటిన కాకతీయ సైన్యంతో పగిడిద్దరాజు వెళ్లి యుద్ధం చేసిన రాజును చంపేశారు. దీంతో కోపోద్రిక్తురాలైన సమ్మక్క యుద్ధ రంగంలో వేల మంది సైన్యాన్ని చంపింది. చనిపోయిన సైన్యాన్ని చూస్తూ ఇక యుద్ధాన్ని ఆపివేయాలని నిర్ణయించుకొని "చిలకలగుట్ట" మీదికి నడుచుకుంటూ వెళ్లిపోయింది.సమ్మక్కని వెతుక్కుంటూ వెళ్లిన ఆదివాసులకు "నెమలి నార చెట్టు" కింద కుంకుమ బరిన రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు.సుగంధ సువాసనతో విరజిల్లు ఆ ప్రాంతమంతా ఉంది.దీనితో ఆనాటి నుంచి ఆదివాసులు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నారు. 2024 సంవత్సరానికి గాను మేడారం జాతర సమయాన్ని పూజార్లు వెల్లడించారు . 2024 ఫిబ్రవరి 14న నాగశుద్ధ పంచమి రోజున గుడిమెలగడం, కుడి శుద్ధికరణ ఉంటుందని పూజారులు తెలియజేశారు. ఫిబ్రవరి 21న బుధవారం సాయంత్రం 6 గంటలకు సార్లమ్మ దేవత, గోవిందరాజు దేవుడు, పగిడిద్దరాజు దేవుడు వారి వారి గద్దెల మీదకు చేరుకుంటారు.ఫిబ్రవరి 22న మాగ శుద్ధ త్రయోదశినాడు ఉదయం ఎనిమిది గంటలకు వనదేవతలు గద్దెల మీదకు వస్తారు. సమ్మక్క అదే రోజు సాయంత్రం గద్దె మీదకు చేరుకుంటుంది. భక్తులు ఫిబ్రవరి 23న మొక్కులు చెల్లిస్తారు.ఫిబ్రవరి 24న మాఘ శుద్ధ పౌర్ణమి నాడు వన ప్రవేశం



చేస్తారు అని పూజారులు ప్రకటించారు. ఎంతో అద్భుతమైనదిగా శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను చెప్పుకుంటారు. కోరిన కోరికలను తీర్చే ఇలా వేల్పుగా ఆరాధిస్తారు.కోట్లల్లో జనాభా అమ్మవారిని దర్శించుకుంటారు. 2024 ఫిబ్రవరి 28 న నాగశుద్ధ బహుళ పంచమి నాడు తిరుగువారం పండుగతో మేడారం జాతర ముగుస్తుంది...

# రాజన్న భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి





- అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 29 (అక్షరం న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రాబోవు మహాశివరాత్రి జాతర మరియు సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకొని సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్ బి ఎస్) పి. గౌతమి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిసరాల ను మరియు భక్తులకు సంబంధించి చేయదలచిన ఏర్పాట్లు మున్నగు విషయాలపై అధికారులతో చర్చించి ముఖ్యమైన ప్రదేశాలను పర్యవేక్షించారు. అడిషనల్ కలెక్టర్ తో పాటు ఆర్ డీ ఓ మధుసూధన్, ఎం ఆర్ ఓ మహేష్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, ఆలయ సహాయక కార్యనిర్వహణాధికారి జయకుమారి, ఆలయ ఈ ఈ రాజేష్, డి ఈ ఈ రఘునందన్, ఏ ఈ రామ్ కిషన్ రావు, ఆలయ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, మరియు ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, గిఫ్ట్ పాకెట్స్ పంపిణీ..

**ఖమ్మం /తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్) ఖమ్మం :** మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి చేతుల మీదగా ఖమ్మం అర్బన్ పరిధిలో గల టేకులపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలోని సుమారు 750 మంది నిరు పేద విద్యార్థినిల కు గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు దుప్పట్లు , పౌడర్ , పేస్ట్ , బిస్కెట్ పాకెట్స్ ,సబ్బులు , పెన్నులు తదితర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి మరియు ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , కార్పొరేటర్ దొంగల సత్యనారాణయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి గారు మాట్లాడుతూ విద్యార్థిని ల అవసరాల ను గుర్తించి దుప్పట్లు మరియు గిఫ్ట్ పాకెట్స్ పంపిణీ చేసినందుకు గ్రేస్ సర్వీస్ సొసైటీ అభినందించారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా మాట్లాడుతూ పేద విద్యార్థుల ను గుర్తించి ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్నా గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ను ప్రత్యేకం గా కొనియాడారు.
ఈ కార్యక్రమం సంస్థ సిబ్బంది , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







## అక్కిశెట్టి క్రిష్ణయ్యకు నివాళి అర్పించిన జర్నలిస్టులు..



**ఖమ్మం/ వైరా జనవరి 29 (అక్షరంన్యూస్):** వైరా మండలం విప్పాలమడక గ్రామానికి చెందిన అబియన్ టివి రిపోర్టరు అక్కిశెట్టి రవి తేజ తండ్రి అక్కిశెట్టి క్రిష్ణయ్య అనారోగ్యం తొ మరణించిన విషయం తెలుసుకున్న వైరా జర్నలిస్టులు విప్పాలమడక వెళ్ళి క్రిష్ణయ్య భౌతిక ఖాయం వద్ద నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టు పారుపల్లి క్రిష్ణా రావు,ఏపురి రాజారావు,ఎక్కిరాల శ్రీనివాస్ రావు,మేడ సంపత్,పులి క్రిష్ణా ర్జునరావు, గొల్లమందల విజయ్,చింతల వసంత రావు, ఎడునుతల బుచ్చి రామారావు, పెద్ద ప్రోలు నవీన్, అది శ్రీకాంత్, రేచర్ల నాగరాజు,గుడిమేట్ల మోహనరావు, అతాహళ్ళ,సుతకాని శ్రీకాంత్, సీత రాములు, రఫీ, దినేష్, గుండ్ల బాబు రావు, వీర రెడ్డి, నల్లమేతు శ్రీనివాస్ రావు, మరియు వీలసాగరం నరేష్, నారపోగు కిరణ్ తదితరులు ఉన్నారు.

## స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు సాధించిన అన్నదమ్ములు..



**ఖమ్మం/వైరా జనవరి 29 (అక్షరంన్యూస్):** ఒకే ఇంటికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు స్టాఫ్ నర్స్ ఉద్యోగాలను సాధించారు. గత రాత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామక ఫలితాల్లో వైరా మండలానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు ఎంపికైనారు. వివరాల్లోకి వెళితే వైరా మండలం సోమవరము గ్రామానికి చెందిన ఎల్.ఐ.సి ఎజెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.కే గౌస్ మియా - మహబూబ్ బీ దంపతుల ఇద్దరు కుమారులు హనీఫ్ పాష, అసిఫ్ పాషాలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామక పరీక్షల్లో ఈ ఇరువురు అన్నదమ్ములు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికాబడ్డారు. ఒకే ఇంటి నుండి ఇద్దరు అన్నదమ్ములు స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో సోమవరం గ్రామస్తులు సైతం ఆనందం వ్యక్తం చేయడంతో పాటు, ఎల్ .ఐ. సి డెవలప్ మెంట్ ఆఫీసర్ మన్నవ సుధాకర్ ఉద్యోగాలు సాధించిన అన్నదమ్ములకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## డీసీసీబీ చైర్మన్ పదవి మల్లి బాబుకి ఇవ్వాలి..

- యాదవ్ సంఘం గౌరవాధ్యక్షులు పాపారావు



**ఖమ్మం/తల్లాడ జనవరి 29 (అక్షరం న్యూస్):** ఖమ్మం డీసీసీబీ చైర్మన్ పదవి మేకల మల్లి బాబు యాదవ్ కు కేటాయించాలని యాదవ సంఘం తల్లాడ మండల గౌరవ అధ్యక్షులు రాచబంటి పాపారావు యాదవ్ అన్నారు. సోమవారం తల్లాడలో ఆ సంఘం మండల సమావేశం మండల అధ్యక్షుడు దేగల సురేష్ యాదవ్, కార్యదర్శి మద్దిబోయిన పంపాద్రి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లి బాబు యాదవ్ గత 25 సంవత్సరాలుగా మచ్చలేని రాజకీయ నాయకుడిగా ఎదిగారని గొర్రెల మేకల పెంపకం జిల్లా అధ్యక్షుడిగా కారేపల్లి మండలం నుంచి జడ్పీటీసీగా, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా ప్రజలకుసమర్థవంతంగా సేవలందించారన్నారు. ఒక వర్గానికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు వారి సమస్యల పట్ల పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే మల్లి బాబు యాదవ్ డీసీసీబీచైర్మన్ పదవితో రైతులు అభివృద్ధికి సమర్థవంతంగా పనిచేస్తారని భావిస్తున్నామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి సపోర్ట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రాజబోయిన సైదులు యాదవ్, నల్లగొర్ల నరసింహారావు యాదవ్, గోపిదేశి రాంబాబు యాదవ్, ఎనిక గణేష్ యాదవ్, పాముల నరసింహారావు యాదవ్, ఎల్లారావు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో తాగు నీటి సమస్యలు తీర్చేందుకు గ్రామాల్లో వాటర్ ప్లాంటులు ఏర్పాటు చేస్తాం

- మంత్రి పొన్నం ప్రభాకర్





**కరీంనగర్/సైదాపూర్,జనవరి29(అక్షరం న్యూస్):** ఎండాకాలంలో తాగు నీటి సమస్యలు తీర్చేందుకు గ్రామాల్లో వాటర్ ప్లాంటులు ఏర్పాటు చేస్తామని మహిళా లచే తక్కువ ధరకు తాగు నీరు అందేలా చేస్తామని తెలంగాణ రాష్ట్ర బిసి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సోమవారం ఆరేపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...రాజకీయాలకతీతంగా గ్రామాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.సైదాపూర్ వెళ్ళే మార్గంలో కాన్వాయ్ ఆపి కూలీలతో మంత్రి ముచ్చటించారు.గుజ్జులపల్లిలో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,జడ్పి వైస్ చైర్మన్ పేరాల గోపాల్ రావు,పాక్స్ చైర్మన్ బిళ్ల వెంకట్ రెడ్డి,సర్పంచులు పాపయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంత సుధాకర్,మాజీ జడ్పీటీసీ గుండారాపు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు మాజీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు తిప్పారపు సంపత్,రాజిరెడ్డి,రమేశ్,మల్లేష్,భాస్కర్ నాయక్,యాదగిరి,డిటి మల్లేశం,ఎంపీఓ సురేందర్ ప్రజాప్రతినిధులు,వార్డు సభ్యులు,పంచాయితీ కార్యదర్శులు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## ఎంఆర్పీఎస్ ఆద్యరంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్

**సూర్యపేట/నేరేడుచర్ల/జనవరి29(అక్షరంన్యూస్):** నేరేడుచర్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఎస్సిఎస్టీబీసి మైనారిటీ కులాలకు చెందిన ఇండ్లు ఇంటి స్థలాలు లేని నిరుపేదలను గుర్తించి, ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నిరుపేదలకు పంపిచేయాలని మండల తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారికి సోమవరం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు య డ వల్లి అరుణ్ మాదిగ, టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య మాదిగల ఆద్యరంలో వినతి చేశారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఉన్న గ్రామాలను గుర్తించి. బిల్డింగ్ శిధిలావస్తులకు చేరుకొని ఉన్నాయి. వాటిని మరమ్మతులకు ప్రభుత్వం వారితో నిధులు ఇప్పించి వాటికి మరమ్మతులు చేయాలని కోరుతున్నాం. అలాగే అంబేద్కర్ కమిటీ హాల్ లేని గ్రామాలకు నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని నేరేడుచర్లలో అంబేద్కర్ కమిటీ హాల్ జగ్జీవన్ రావ్ భవనము ప్రభుత్వం వారితో నిధులు ఇప్పించి భవనం జరిపోయే ప్లేస్ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పక్షానకోరుతున్నాం.కావున తమరు పైన తెలిపిన విషయాలను పరిశీలించి నేరేడుచర్ల గ్రామాలలో ఉన్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించమని న్యాయం చేయాలని దయగలతామరిని కోరుతున్నాం. మండల అధ్యక్షులు య డ వల్లి అరుణ్ మాదిగ టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి పున్నాయ మాదిగ ఆది మల్ల బాబురావు మాదిగ వలదాసు సాయి శీను మాదిగ ఇంజమూరి వెంకటేశ్వర్లు మాదిగ నన్నెపంగా నాగేష్ మాదిగ మచ్చ గోపాల్ మాదిగ మచ్చ రవి మాదిగ ఉపేంద్ర మాదిగ ఎం సైదులు మాదిగ నవీన్ మాదిగ కార్తీక్ మాదిగ వెంకట్ మాదిగ కర్ణాకర్ మాదిగ మహేష్ మాదిగ. వీళ్ళందరూ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఇచ్చిన ధరఖాస్తులను పరిష్కారానికి కృషి

- మంచిర్యాల కలెక్టర్ బాదావత్ సంతోష్



**మంచిర్యాలబ్యూరో,జనవరి29,(అక్షరం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్,సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)బి.రాహుల్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములుతో కలిసి సోమవారం అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఆ తరుణంలో మంచిర్యాల పట్టణానికి చెందిన జాడి రాజమల్లు అతని తండ్రి నుంచి వారసత్వంగా తనకు సంక్రమించిన భూమికి సంబంధించిన హద్దులు,మ్యాప్,నకలు ప్రతుల కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడం జరిగిందని,మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.మందమర్రి పట్టణంలోని ఇందిరానగర్కు చెందిన మడిపెల్లి పద్మ తాను 1994లో మందమర్రి శివారులో భూమిని కొనుగోలు చేసి నాటి నుంచి సాగు చేసుకుంటున్నామని,ధరణిలో వేరే వారి పేర్లు రావడంతో పాటు ఆ భూమిని విక్రయించినట్లుగా రికార్డులలో పొందుపరిచారని ఆ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నస్పూర్ పట్టణంలోని నాగార్జునకాలనీకి చెందిన సిహెచ్.శ్రీలత తాను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశానని,కొడుకుతో కలిసి ఒంటరిగా జీవిస్తున్నానని,ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మందమర్రి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన పోచంపల్లి కొమురయ్య హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం గ్రామ శివారులో తనకు కలిగిన పట్టా భూమికి సంబంధించి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్ కు చెందిన మెంగని శ్రీనివాస్ తనకు మందమర్రి శివారులో ఉన్న పట్టా భూమిని కొందరు అక్రమంగా అక్రమించుకుని పట్టా పుస్తకం పొందారని,వివరాలను తొలగించి తన పేరిట పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.మందమర్రి మండలం గద్దె రాగడి ప్రాంతానికి చెందిన కునారపు ప్రకాష్ అతని తండ్రి పేరిట క్యాతనపల్లి శివారులో ఉన్న భూమిని తన పేరిట నమోదు చేసి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం దసురయ్య,దుర్గం రాజ్ కుమార్ తమ తాతల నుంచి వారసత్వంగా వస్తున్న పట్టా భూమికి సంబంధించి రికార్డులలో వేరే వారి పేర్లు వస్తున్నాయని,సవరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీకి చెందిన దుర్గం దసురయ్య ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లు తమ గ్రామంలో అనర్హులకు అందుతున్నాయని ఆ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.హైదరాబాద్ పట్టణానికి చెందిన చుంచు శ్రీనంద తనకు దండేపల్లి మండలం కన్నేపల్లి గ్రామ శివారులో తాతల నుంచి వారసత్వంగా వస్తున్న ఉందని,విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామానికి చెందిన పుప్పాల నారాయణ తాను 1985లో రిజిస్ట్రేషన్ ద్వారా భూమిని పొందానని,ఎన్కంబరెన్స్ సర్టిఫికెట్ లో సర్వేనెంబర్ తప్పుగా చూపుతుందని,సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఆ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు జరుగుతుందని తెలిపారు.ఆ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొన్నం






**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 29 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్, బొల్లోనిపల్లి, గట్లనర్సింగాపూర్, చంటయ్యపల్లి, మల్లారం గ్రామాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముల్కనూర్ లో నూతనంగా రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖానాను ప్రారంభించారు. పల్లె దవాఖానాలో ల్యాబ్, ఫార్మసీ, ఓపి గదులను రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. బొల్లోనిపల్లి గ్రామంలో రూ.1 కోటి 70 లక్షల వ్యయంతో బొల్లోనిపల్లి నుండి గట్ల నర్సింగాపూర్ వరకు రోడ్డు నిర్మాణం కోసం, గట్లనర్సింగాపూర్ లో రూ .20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, చంటయ్యపల్లి లో రూ.50 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు, మల్లారం లో రూ.20 లక్షల తో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాబోయే ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. వివిధ అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైని కలెక్టర్ శ్రద్ధ శుక్లా, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో భాస్కర్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ యాకుబ్ పాషా, డాక్టర్ ఉమాశ్రీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, సర్పంచ్ లు మాడుగుల కొమురయ్య, ఎర్రబెల్లి చంద్రకళ తిరుపతిరావు, గుంటి ఓదెలు, గూడెల్లి రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఊసకోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ బొల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం డయాలసిస్ సెంటర్‌కు రూ.10 లక్షల నిధులు మంజూరి చేసిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం/తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్) కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర ప్రభుత్వ వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్ లో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరి చేశారు. వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్లో

కిడ్నీ జబ్బుతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకోవడానికి వచ్చే బాధితులకు సరిపడా బెడ్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం కేవలం ఐదు బెడ్స్ మాత్రమే ఉండడంతో తక్షణ వైద్యం పొందాల్సిన బాధితులు సకాలంలో వైద్య అందక ప్రాణాలు విడుస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రకారం వరుస క్రమంలో ఉన్న వారు చికిత్స పొందాలి అంటే ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారిలో ఒకరు చనిపోతే తప్ప మరొకరికి అవకాశం దొరకడం లేదు. ఈ విషయమై ఇటీవల కొందరు డయాలసిస్ అవసరమైన కిడ్నీ వ్యాధి బాధితులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎంపీ రవిచంద్ర స్థానిక ఆసుపత్రి సూపర్డెంట్ కుమారస్వామి తో

మాట్లాడి డయాలసిస్ సేవలు మెరుగుపరిచేందుకు , మరి కొంతమందికి తక్షణ వైద్యం అందేందుకు అవసరమైన పనులతో కూడిన ఎస్టిమేషన్ అందజేయాలని కోరారు. ఆసుపత్రి సూపర్డెంట్



Vaddiraju Ravi Chandra
Member of Parliament
(Rajya Sabha)
Member : Standing Committee on Petroleum and Natural Gas

Flat No: A-9, Tower No.A-2, MS Flats
Deen Dayal Upadhyaya Marg
New Delhi-110002
H.No. 8-2-293/82/L, Plot no. 41/B
MLA colony, Road no 12, Banjara Hills
Hyderabad-500034

To
The Collector & District Magistrate,
Bhadradri Kothagudem District.

Dear Sir,

**Lr. No: VRC/MPLADS/2023-24/53, Dt: 06.01.2024**

Subject: **Recommendation of works under MPLAD Scheme – 2023-24.**

I am in receipt of requests from [illegible] for allotment of funds for the following work under my MPLADS Fund.

**I am allotting Rs: 9.90 Lakhs from my MPLADS 2023-24 Fund.**

| Priority No. | Name and Nature of work/ Equipment Name | Location | Approximate cost (Rs. in lakh) |
|---|---|---|---|
| 53 | Construction of Room for Dialysis Facilities at Kothagudem, Bhadradri Kothagudem District | At District Hospital, Kothagudem, Bhadradri Kothagudem District | 9.90 Lakhs |
| | | Total = | 9.90 Lakhs |

➤ The above works may please be got scrutinized and technical, financial and administrative sanction be issued expeditiously and the sanctioned works may please ensure to complete as per the provisions of the MPLADS Guidelines with STRICT ADHERENCE of QUALITY STIPULATIONS through VIGILANCE MEASURES.

➤ I may please be kept informed of the sanction and the progress of the works implementation. If any of the recommended work is found non-eligible, and if the sanction is delayed, reasons for the same may be intimated to me.

➤ I am authorizing my nodal agency i.e. District Collector, Khammam DISTRICT to release **Rs. 9,90,000/- (Nine Lakhs Ninety Thousand Only)** out of my MPLADS 2023-24 Fund for the above said work after receiving Administrative sanction from your office.

Yours faithfully,
Vaddiraju RaviChandra

Copy to: **The Collector & District Magistrate, Khammam District**
For information and necessary further action accordingly.
For Clarifications Contact: **MP Office: 08742-234961.**

Camp Office : 11-10-715/2, Burhanpuram, Khammam (Urban), Khammam
Telangana-507001, Mobile : +91-9949156561



కుమారస్వామి అందించిన ఎస్టిమేషన్ అనుసరించి తన ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరీ చేశారు.

ఈ మేరకు సంబంధిత అధికారులకు మంజూరి ధ్రువపత్రాలను అందజేశారు. తమ ఆవేదనను అర్థం చేసుకొని వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపీ రవిచంద్ర కు కిడ్నీ జబ్బు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముక్కు పోటీలు




వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ జనవరి 29 అక్షరం న్యూస్ / మండలంలోని హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం నిర్వహించే మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించడం జరిగింది. మండలంలోని 12 హైస్కూల్లోని విద్యార్థులు పాల్గొన్నారు పాఠశాల స్థాయిలో గెలుపొందిన 8వ,9వ,10 వ, తరగతి విద్యార్థులు 36 మంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల చెకుముకి కన్వీనర్ జి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని శాస్త్రీయ విజ్ఞాన రంగంలో దూసుకుపోవాలని రాజ్యాంగంలో ఆర్టికల్ 51 ఏహెచ్ సెక్షన్ లో పొందపరచిన విధంగా ప్రతి విద్యార్థి శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ సమాజ మార్పుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఖానాపూర్ హై స్కూల్ ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని గెలిచిన వాళ్ళు పొంగిపోకుండా ఓడిన వాళ్ళు కృంగిపోకుండా పోటీ తత్వంలో ముందుకెళ్లాలన్నారు ముఖ్యఅతిథిగా సయ్యద్ హరీఫ్ హుస్సేన్ బుధరావుపేట ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు ప్రతి ఒక్క విద్యార్థి చిల్డ్రన్స్ నాలెడ్జ్ బుక్ ను చదివి అందులో ఉన్న జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు విశిష్ట అతిథిగా వచ్చిన కొత్తూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక నిర్వహించే పోటీ పరీక్షలకు గాని కార్యక్రమాలు గాని సమాజానికి ఉపయోగపడే విధంగా మేలు చేసే విధంగా ఉంటాయి అన్నారు కావున విద్యార్థులు వాస్తవాలు తెలుసుకొని జన విజ్ఞాన వేదిక నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు ఈ కార్యక్రమంలో చెకుముకి ప్రశ్నాపత్రాల తయారీలో సభ్యులుగా వ్యవహరించిన మోతిలాల్ మాట్లాడుతూ ఈ ప్రశ్నపత్రల తయారు చాలా ప్రకడ్బందీగా చాలా మంది విషయపరిజ్ఞాన నిపుణులతో తయారు చేయబడుతుంది అన్నారు జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయికి ఇంగ్లీష్ మీడియం విభాగంలో టీ డబ్ల్యూ ఆర్ సైనిక్ స్కూల్ అశోక్ నగర్ తెలుగు మీడియా విభాగంలో జడ్పిహెచ్ఎస్ మంగళవారపేట విద్యార్థులు ఎన్నిక కావడం జరిగింది. వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన గెస్ట్ ఉపాధ్యాయులు పి ప్రభాకర్ టి ఉష ఎస్ రవికుమార్ రహీం జి కిషన్ రఫీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రిటైర్డ్ తాసిల్దార్ శ్రీనాధరాజు క్రిష్ణంరాజు పార్థిదేహానికి నివాళులర్పించిన మండలం కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం/తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ తాసిల్దార్ శ్రీనాధరాజు క్రిష్ణ%శీ% రాజు గుండెపోటు తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన పార్థివ దేహాన్నిసందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు అయిలూరి బాబు, మాజీ వైస్ ఎంపీపీ అన్నెం కోటి రెడ్డి, పోతురాజు కోటయ్య, తోటకూర శేషగిరి రావు, కర్నాటి క్రిష్ణ రెడ్డి, కర్నాటి వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు.



# మంచి మనస్సును చాటుకున్న మహేష్...

**- కోరేం క్రికెట్ క్లబ్(కె.సి.సి) సబ్యులకు జెర్సీలు బహుకరణ.**
**- మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రావు, బి.ఆర్.ఎస్ నాయకులు అమిత్ కుమార్ చేతులమీదుగా అందజేత**
**- మహేష్‌ను అభినందించిన ప్రముఖులు**
**- కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 29 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు మ్యాకల మహేష్ తన గొప్ప మనస్సును చాటుకున్నాడు. క్రీడాలపై తనకున్న మక్కువతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కోరేం క్రికెట్ క్లబ్(కె.సి.సి) సభ్యులకు తన వంతు సాయంగా రూ.15వేలు విలువ చేసే క్రీడా జెర్సీలను బహుకరించాడు. ఈ జెర్సీలను ఆదివారం కోరేం గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు, బి.ఆర్.ఎస్ నాయకుడు అమిత్ కుమార్ ల చేతులమీదుగా క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ తమను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో జెర్సీలు అందించడం చాలా సంతోషంగా ఉందని, ఇది తమలో నూతన ఉత్తేజాన్ని నింపిందని, ఇదే స్ఫూర్తితో ఆటల పోటీల్లో ముందుకు వెళ్తూ, కేసిసి జట్టు విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు క్రీడాకారులకు ఉచితంగా జెర్సీలు అందించిన



మహేష్ ను సుధాకర్ రావు, అమిత్ కుమార్, గ్రామ సర్పంచ్ చెన్నాడి రాజ్య లక్ష్మీ, ఉప సర్పంచ్ గాజర్ల రోహిణి-కిరణ్, బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దండు తిరుపతి, ఎంపీటీసీ సభ్యురాలు డబ్బు మమత-సృజన్ రెడ్డి, వార్డ్ సభ్యులు పల్ల రవి, రొమాల శ్రీనివాస్, రొమాల రాజనర్సయ్య, దుంపేటి సంజన-శ్రీనివాస్ లతో పాటు గ్రామస్తులు అభినందించారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలో విద్యార్థులకు పతకాలు..

**- వేములవాడ విద్యార్థి ఎండి అప్సర్ కు ఛాంపియన్షిప్ కప్ వరింపు**
**- ఎండి అప్సర్, మాస్టర్ మన్నాన్ కు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ అభినందన**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 29 (అక్షరం న్యూస్):** మంచిర్యాల్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే తన తండ్రి కొక్కిరాల రఘుపతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పిఎస్ఆర్ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 8 రాష్ట్రాల నుండి 12 వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గ్రాండ్ ఛాంపియన్షిప్ కప్ అండర్ 14 విభాగంలో రాజన్న సిరిసిల్ల వేములవాడకు చెందిన బ్లాక్ బెల్ట్ విజేత ఎండి అప్సర్ విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఎండీ అప్సర్ కు ఛాంపియన్షిప్ కప్ ను అందజేసి, కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ను అభినందించారు. ఈ పోటీల్లో అలాగే పలువురు కటాస్, కుమ్మితే విభాగంలో సాయి హర్షిత్, మనీ రూప్, సూర్య జయచంద్ర, జస్వంత్ బంగారు పత కాలు సాధించగా ప్రేమ్ సాగర్ రావు పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో టిఎస్కెడి (కాయ్ ) రాష్ట్ర అధ్యక్షుడు ఇప్పశ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్, ఎం ప్రవీణ్, ప్రసన్న,




టోర్నమెంట్ రెఫ్రీ కమిషనర్ మొండయ్య జగిత్యాల్ ప్రధాన కార్యదర్శి రమేష్, టోర్నమెంట్ ఆర్గనైజర్ ఏం నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

# మైనింగ్ సర్దార్ మందాడి సమ్మిరెడ్డి అకాల మరణం

**టి ఎన్ టి యు సి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ పక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.**

గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ జనవరి 29/ అక్షరం న్యూస్‌బీ
గత వారం రోజుల కిందట %=-+ 1 2ూ% గనిలో జరిగిన ప్రమాదంలో ఎం సమ్మిరెడ్డి తీవ్రంగా గాయపడిన విషయం తెలిసినదే ఆయనకు నిన్న సాయంత్రం యశోద హాస్పిటల్ లో ట్రీట్మెంట్ జరుగుతున్న సమయంలో హఠాత్తుగా గుండె నొప్పి రావడంతో హాస్పిటల్లో మరణించారు.
టిఎన్టియుసి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ పక్షాన,వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాము అన్నారు. ఈ మరణానికి సింగరేణి యాజమాన్యం పూర్తి భాధ్యత వహించాలి అని ఎందుకంటే సింగరేణి ఏరియా హాస్పిటల్ నుండి హైదరాబాదులో కామినేని హాస్పటల్ కి రిఫర్ చేసి అక్కడ సరైన ట్రీట్మెంట్ జరగకపోతే వారి కుటుంబ సభ్యులు యశోద కి తరలించడం జరిగింది అన్నారు. కామినేని హాస్పిటల్ లో ట్రీట్మెంట్ ఆలస్యమైనందువలన వారి మరణానికి సింగరేణి యాజమాన్యం కారణం ఇంకా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి పంపి ఉంటే మరణం జరిగి ఉండేది కాదు కనుక ఈరోజు సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం బలైంది , అందుకే వారికి నష్టపరిహారంగా కోటి రూపాయల నష్టపరిహారం మరియు కోటి రూపాయల ఇన్సూరెన్స్ ను వెంటనే సింగరేణి యాజమాన్యం ప్రకటించాలి. వారి కుటుంబంలో ఒకరికి సు టేబుల్ ఉద్యోగం ఏలాంటి కండిషన్స్ లేకుండా ఉద్యోగం ఇవ్వాలని, టి ఎన్ టి యు సి గా డిమాండ్ చేస్తున్న ము అదేవిధంగా యశోద హాస్పిటల్ లో బిల్లు మొత్తం సింగరేణి యాజమాన్యం భరించాలని, టి ఎన్ టి యు సి గా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మందాడి సమ్మిరెడ్డి



కి అశ్రునివాలీలు కన్నీటి నివాళులు అర్పించిన వారిలో ఎం.కె బోస్ అధ్యక్షులు టిఎన్టియుసి రాష్ట్ర కమిటీ,
కే నిమ్మకాయల ఏడుకొండలు, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కంది చంద్రయ్య , సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సల్ల రవీందర్ టి ఎన్ టి యు సిరాష్ట్ర నాయకులు ముదిగంటి దామోదర్ రెడ్డి, అధ్యక్షులు
టిఎన్టియుసి పెద్దపల్లి పార్లమెంటరీ పెగడపల్లి రాజనర్సు, కోశాధికారి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ చిటికెల రాజలింగం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ చెవ్వ మల్లయ్య %=-+% 2 వైస్ ప్రెసిడెంట్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కొండి శ్రీనివాస్ టి ఎన్ టి యు సి నాయకులు ఎర్రం అంకిరెడ్డి టి ఎన్ టి యు సి సీనియర్ నాయకులు గుండబోయిన ఓదెలు టి ఎన్ టి యు సి సీనియర్ రాష్ట్ర నాయకులు బెక్కం వీరేందర్, టీ ఎన్ ఎస్ ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి,
కంది చందు, పెద్దపల్లి పార్లమెంట్ టి ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, సుందిళ్ల స్వామి టిఎన్టియుసి నాయకులు తదితరులు ఉన్నారు.

# కొరివిలో వీరభద్రస్వామిని దర్శించుకున్న సైదులునాయక్ బృందం..

**ఖమ్మం/ వైరా జనవరి 29 (అక్షరంన్యూస్):** మహబూబాబాద్ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొరివిలో వీరభద్ర స్వామిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాధావత్ సైదులు నాయక్ బృందం ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రస్వామి వారి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సైదులు నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ వార్డ్ మెంబర్ గుగులోతు నరసింహారావు, నాగేశ్వరరావు, శ్రీను, మంగ్యా, బాసు, తదితరులు ఉన్నారు.





## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణ..




**ఖమ్మం/ వైరా జనవరి 29 (అక్షరంన్యూస్):** వైరా మండల పరిధిలోని గొల్లెనపాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ కు క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్ సహకారంతో నిత్యవసర సరుకులు అందించటం మంచి పరిణామం అని వైస్ డిస్టిక్ గవర్నర్" నంబూరు మధు, లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైరా కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు కొల్ల రాంబాబు, కొమిరిశెట్టి శ్రీధర్, కట్ల సురేష్, రాయపూడి నారాయణరావు, జి .రామకృష్ణ, బండారు సరిత , ఎం చంద్రశేఖర్ ఎం హనుమంతరావు వాణిశ్రీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం వల్ల పిల్లలకు శారీరక మానసిక ఎదుగుదల



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 29 :** గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం వల్ల బాల్య దశలోని పిల్లలకు శారీరక మానసిక ఎదుగుదల జరుగు తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ లావణ్య అన్నారు. సోమవారం మండలం లోని రామచంద్ర గూడెంలోని అంగన్వాడీ కేంద్రంలో బాల్య దశ సంరక్షణ విద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లావణ్య, మాట్లాడుతూ గర్భిణీలు బాలింత లు మంచి పోషకాహారం తీసుకోవ డంతో పాటు,సకాలంలో టీకాలు తీసుకోవడం వల్ల బాల్య దశలోని పిల్లల్లో మానసిక శారీరక ఎదుగుదల జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రంలో అందించే ప్రీ స్కూల్ విధానంతో పిల్లలు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించేలా వారికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య కుమార్,వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ ఎస్.మంజుల, పాఠశాల ఉపాధ్యాయుడు జె.శ్రీహరి, అంగన్వాడి ఆయా భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ పదవి మేకల మల్లి బాబు యాదవ్ కి ఇవ్వాలి...

**- కొణిజర్ల మండల గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్, యాదవ కురుమ సంఘం డిమాండ్.....**



**ఖమ్మం/తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్):** కొణిజర్ల మండల కేంద్రంలో జరిగిన పాత్రికేయుల సమావేశం ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ కార్యదర్శి గుదే భద్రయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కొణిజర్ల మండలం యాదవ్ సంఘం కార్యదర్శి పదిమల నరేష్ లు మాట్లాడుతూ డీసీసీబీ డైరెక్టర్ గా మల్లి బాబు యాదవ్ గత 15 సంవత్సరాల నుంచి డిసిసిబి డైరెక్టర్ గా పని చేస్తున్నారని,గతంలో కామేపల్లి జడ్పిటిసిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, గొర్రెల పెంపకం దారుల స్టేట్ డైరెక్టర్ గా అనుభవమున్న మల్లి బాబు యాదవ్ కి డిసిసిబి ఛైర్మన్ గా అవకాశం ఇవ్వాలని ఖమ్మం జిల్లా కు చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రులను కోరారు. దాదాపు 30 సంవత్సరాల నుండి బీసీ సంఘాలలో, యాదవ సంఘం లో, గొర్రెల పెంపకం సహకార యూనియన్ చైర్మన్ గా పనిచేసి, అగ్రకుల రాజకీయాల, బీఆర్ఎస్ పార్టీ రాజకీయ కుట్రలకు 57రోజులు జైలు జీవితం గడిపిన మల్లి బాబు యాదవ్ ను దృష్టిలో పెట్టుకొని ఒక బీసీకే డీసీసీబీ ఇయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొణిజర్ల గ్రామ అధ్యక్షులు చింతల ఎల్లి బాబు, కొణిజర్ల గ్రామ కార్యదర్శి ముత్తయ్య ,సాలబంజర గ్రామ అధ్యక్షులు తుప్పత్తి వెంకటేశ్వర్లు ,కొణిజర్ల గొర్ల పెంపకదారుల సహకార సంఘం సభ్యులు బండారు కిషన్ రావు, తద్దె మహేష్, లాలాపురం అధ్యక్షులు ఇమ్మడి రామారావు లాలాపురం , చైర్ పర్సన్ కూరాకుల నర్సయ్య, కూరాకుల నాగరాజు, తుమ్మలపల్లి కార్యదర్శి చింతల లక్ష్మీ, నరసింహారావు సభ్యులు పాల్గొన్నారు.

## అతి వేగం ప్రమాదాలకు మూలం

**- లారీలకు వెనుక మరియు ముందు భాగంలో రేడియం స్టిక్కర్స్ కంపల్సరీ**
**- రోడ్డు ప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమంలో డిఎస్పీ : అబ్దుల్ రెహమాన్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.29/ అక్షరం క్రైమ్ న్యూస్ :** లారీలకు వెనుక మరియు ముందు భాగంలో రేడియం స్టిక్కర్స్ కంపల్సరీగా అతికించాలని కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ లారీ డ్రైవర్లను సూచించారు. భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లారీ అసోసియేషన్ వద్ద డ్రైవర్లకు మరియు ఓనర్లకు రోడ్డు భద్రత నియమాల గురించి కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం టూ టౌన్ సీఐ మరియు సిబ్బంది మరియు కొత్తగూడెం వన్ టౌన్ సిఐ తో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అతివేగం ప్రమాదాలకు మూలమని ,రాత్రి వేళల్లో హెడ్ లైట్స్ సరిగ్గా ఉంచే విధంగా చూసుకోవాలని, వాహనాలు రోడ్డు పక్కన నిలిపి నప్పుడు పార్కింగ్ లైట్స్ ఉపయోగించడం గురించి వివరించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు.



## రసమయ అవినీతిని మానకొండూరు ప్రజలకు వివరిస్తాం

- 10 ఏళ్ల పాలనలో అవినీతి యోధులుగా మాజీ ఎమ్మెల్యే పేరు గడించారు మానకొండూరు నియోజకవర్గానికి మీరు ఒరగబెట్టింది ఏమిటి....?
- తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఫైర్



**కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 29 (అక్షరం న్యూస్):** మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడిన తీరుపై మండిపడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఇప్పటికే నియోజకవర్గం నుంచి తరిమికొట్టారని, పిచ్చికూతలు కుస్తే గుండారం నుంచి కూడా తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రసమయి బాలకిషన్ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి, దళితులను ఏనాడు పట్టించుకోలేదని, దళిత ద్రోహి రసమయి బాలకిషన్ అని అన్నారు. మా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వారి భార్య అనురాధ పై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులకు కనీసం గ్రామాల్లో పని చేసిన బిల్లులు ఇప్పటివరకు ఇప్పించిన దాఖలాలు లేవని అన్నారు. అనవసరమైన మాటలతో నీకు ఉన్నటువంటి బుద్ధిని మానకొండూరు నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గోసి గొంగడి తో వచ్చి కోట్ల ఆస్తులు ఎక్కడినుండి వచ్చాయని ఆదాయానికి మించి ఆస్తులు ఎలా సంపాదించావని వాటిపై సిబిఐ ఎంక్వయిరీ చేసి తగిన విచారణ జరిపించాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇస్తామని అన్నారు. నీ అనుచరులను ఎవరిని కూడా వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరేళ్ల కల సాకారమైన వేళ...

- మంత్రి పొంగులేటి చొరవతో అప్పలనర్సింహాపురానికి బస్సు సర్వీస్..
- గ్రామ నాయకుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడిన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి...
- హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు..




**ఖమ్మం/ తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్) నేలకొండపల్లి :** అప్పలనర్సింహాపురం గ్రామస్తుల ఆరేళ్ల కల మంత్రి పొంగులేటి చొరవతో సాకారమైంది. గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు తమ గ్రామానికి బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని చెబుతూ ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దృష్టికి ఆదివారం తీసుకువెళ్ళారు. వెంటనే ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన అధికారులు బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఉదయాన్నే ఆ గ్రామానికి బస్సు రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎనికె జానకి రామయ్య, మన్నే నగేష్, శీలం పెద్ద వెంకటేశ్వర్లు, పుసులూరి విశ్వనాథం, పెంటమాల అశోక్, వెంపటి స్వామి, అయినాల భాస్కరరావు తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి




**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/జనవరి 29(అక్షరం న్యూస్):** దక్షిణ భారతదేశ శాస్త్ర సాంకేతిక గణిత వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఎంపికైన మండల కేంద్రంలోని కే.కే.రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయి సాత్విక్, రోహిత్ తేజ ల అను సోమవారం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యార్థులు చేసిన ప్రయోగం బహుళార్థ సాధక వ్యవసాయ పరికరం. ఈ పరికర ఉపయోగం రాడార్ సిస్టం ద్వారా కీటకాలను మరియు వాటి యొక్క శబ్దాలను గుర్తిస్తూ రైతులకు సమాచారాన్ని చేరవేస్తుందని ఈ పరికరంతో నేల తేమ శాతాన్నిగుర్తించవచ్చని అవసరమైన సమయంలో నీటి సర ఫరాను, చేను సంరక్షణ, జీవ శాస్త్ర ఎరువుల రవాణా తదితర పనులను సౌరశక్తి ఆధారంగా చేయొచ్చని ప్రాజెక్టు ద్వారా వివరించారు. సోలార్ ప్యానెల్, ఎలక్ట్రానిక్ డివైస్లు, తీగలు, ల్యాప్ ట్యాప్ సహకారంతో ఈ ప్రాజెక్టు తయారు చేశారని విజయవాడలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ లోఈ ప్రదర్శనను జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి సందర్శించి ఎంపికైన విద్యార్థులను మరియు గైడ్ టీచర్ ను అభినందించారు కార్యక్రమంలో గైడ్ టీచర్ ఎంపికైన విద్యార్థులు జిల్లా అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో కేకే రెడ్డి పాఠశాలకు ప్రథమ బహుమతి

**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/జనవరి 29(అక్షరం న్యూస్):** తెలకపల్లి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ బహుమతి వచ్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి అకాడమిక్ డైరెక్టర్ కే రఘురాం రెడ్డిలు సోమవారం సాయంత్రం తెలిపారు అదేవిధంగా తెలుగు మాధ్యమంలో మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు ప్రథమ బహుమతులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల నిర్వాహకులు, ప్రిన్సిపాల్, ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.



# గని ప్రమాదంలో గాయపడి మరణించిన సమ్మిరెడ్డికి నివాళులు అర్పించిన గుర్తింపు సంఘం నాయకులు

- సమ్మిరెడ్డి కుమారునికి ఫోర్మెన్ ట్రెయినిగా ఉద్యోగం ఇచ్చుటకు యాజమాన్యం అంగీకారం.
- గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ జనవరి 29/ అక్షరం న్యూస్:** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 2ఏ ఇంక్లయిన్ లో మైనింగ్ సర్దార్ గా పనిచేస్తున్న సమ్మిరెడ్డి విధి నిర్వహణలో ఈ నెల 22న జరిగిన గని ప్రమాదం లో తీవ్రంగా గాయపడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కామినేని హాస్పిటల్ కు పంపినప్పటికి అక్కడ సరైన చికిత్స చేయలేదని మళ్ళీ యశోద హాస్పిటల్ కు పంపటం జరిగింది, ఐనప్పటికీ ని తీవ్ర గాయాలపాలైన సమ్మిరెడ్డి ప్రాణాలు కోల్పోవటం అత్యంత విచారకరమని, అతని మరణం పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుందని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం ఉదయం సమ్మిరెడ్డి పార్థీవ దేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ కు తీసుకు రాగా గుర్తింపు సంఘం నాయకులు, కార్యకర్తలు చేరుకుని రావాల్సిన నష్టపరిహారం గురించి, వారసులకు తగిన ఉద్యోగం గురించి అధికారులతో చర్చలు జరిపామని ఆయన తెలిపారు. మైనింగ్ స్టాప్ ఉద్యగులతో పాటు, ఇతర యూనియన్ ల నాయకులు, ముఖ్యంగా ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు సమ్మిరెడ్డి కుటుంబానికి అండగా ధర్నా మూడు గంటల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సింగరేణి సి అండ్ ఎం డి, డైరెక్టర్ ఫా, జనరల్ మేనేజర్ పర్సనల్ లతో ఫోన్ లో చర్చించి సమ్మిరెడ్డి కుమారునికి (బిటెక్) ఫోర్మెన్ ట్రెయినిగా లేదా సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఉద్యోగం ఇచ్చుటకు యాజమాన్యం తో మాట్లాడి అంగీకరింపజేశారు. గతంలో లేనటువంటి ఈ ప్రత్యేక అంగీకారాన్ని మైనింగ్ స్టాప్ సోదరులు హర్షిస్తూ అభినందించారు. రెండు సంవత్సరాల క్రితం శ్రీరాంపూర్ 3వ ఇంక్లయిన్ లో నలుగురు కార్మికులు గని ప్రమాదంలో చనిపోయిన వారి వారసులకు బదిలి వర్కర్స్ గానె ఇచ్చారు. అప్పుడు గుర్తింపు సంఘం గా ఉన్న టిబిజికేఎస్ సూటబుల్ జాబ్ ఇప్పించలేకపోయారని, కాని ఇప్పుడు స్పెషల్ కేసు గా పరిగణించి ఫోర్మెన్ ట్రెయినిగా ఏఐటియుసి కృషి ఫలితంగా ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. గుర్తింపు సంఘం గా ఇది ఏఐటియుసి విజయం గా బావిస్తూ, సి అండ్ ఎం డి కి ఇతర అధికారుల కు ఏఐటియుసి ధన్యవాదాలు తెలుపుతుంది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, సంకె అశోక్, ఎస్ వెంకట్ రెడ్డి, మిట్ట శంకర్, పెర్క మహేందర్, సోహేల్, కే.శ్రీనివాస రావు, పర్లపెల్లి రామస్వామి, నాగేందర్, ప్రభుదాస్, ఏ.సురేష్ తదితరులు పాల్గొన్నారు. సమ్మిరెడ్డి పార్థీవ దేహం పై పూలమాలలు వేసి నాయకులు నివాళు లర్పించారు, అనంతరం పార్థీవ దేహాన్ని అతని స్వగ్రామం ఐన వరంగల్ జిల్లా లోని దస్తగిరి పల్లె కు తీసుకెళ్ళారు.

# క్రమశిక్షణతో ఉన్నత కుటుంబాలుగా తీర్చిదిద్దుకోండి..







- ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవికుమార్
- ఠాగూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**ఖమ్మం/వైరా జనవరి 29 (అక్షరం న్యూస్):** సమాజంలో విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని కుటుంబాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ సూచించారు. సోమవారం స్థానిక ఠాగూర్ విద్యాలయంలో 2014-15 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవికుమార్ మాట్లాడుతూ 10 సంవత్సరాలకు కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. వివిధ వృత్తులలో స్థిరపడిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో చాలా సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్,రామకృష్ణ, వేణు, నాగరాజు, రాంబాబు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా ఉర్సు మహోత్సవాలు...





- భారీగా హాజరైన భక్తులు..
- నాయకులు బొర్రా రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతరాములు

**ఖమ్మం/ వైరా జనవరి 29 (అక్షరంన్యూస్):** వైరా బ్రాహ్మణపల్లి లో హజరత్ సయ్యద్ యాకూబ్ షా వలీ ఉర్సు మహోత్సవాలు రెండు రోజులపాటు ఘనంగా జరిగాయి. ఉర్సు మహోత్సవాలను రాష్ట్ర మార్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. ఆదివారం రాత్రి వారు ఖందిల్ ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా బొర్రా రాజశేఖర్, ముళ్ళపాటి సీతారాములు, వార్డు కౌన్సిలర్ పనితి ఉష తో పాటు పనితి సైదులు, పలువురు ప్రముఖులు యాకూబ్ షా వలి దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. దర్గా ముజావర్ షేక్ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గత 26 సంవత్సరాలుగా వైరా బ్రాహ్మణపల్లి లో హజరత్ సయ్యద్ యాకూబ్ షావలి రహమతుల్లా అలైహి ఉర్సు మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ ఉర్సు మహోత్సవంలో పాల్గొంటుండడం విశేషం. గంధం సమర్పణ ఈనెల 27వ తేదీ శనివారం జరగగా 28వ తేదీ ఆదివారం రాత్రి ఖందిల్ ప్రారంభోత్సవంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. చాదర్ షేక్ జమాల్ సాహెబ్ వారి ఇంటి నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి షేక్ యాకూబ్ అలీ ,అబ్దుల్ రెహమాన్ ఇంటి వద్ద ఉన్న దర్గాలో సమర్పించారు. అనంతరం కార్యక్రమం ప్రారంభోత్సవానికి హాజరైన అతిథులకు ఘన స్వాగతం పలికిన ఉరుసు మహోత్సవ కమిటీ సభ్యులు వారితో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని ఆ తరువాత ఉర్సు మహోత్సవాలను వారితో ప్రారంభింప చేశారు. ఖందిల్ ఊరేగింపు రాత్రి 10:30 గంటలకు ప్రారంభమై సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు తిరిగి దర్గా వద్దకు చేరుకుంది. యాకూబ్ షా వలి ఉర్సుమహోత్సవాలు అత్యంత ఉత్సాహభరితంగా భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఆదివారం రాత్రి దర్గా వద్ద అన్న సమారాధన జరిగింది, ఈ ఉర్సుమహోత్సవ కార్యక్రమానికి భక్తులు అనేక సుదూర ప్రాంతాల నుంచి కూడా హాజరయ్యారు. ఉర్సు మహోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తున్న ఉర్సుమహోత్సవ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అతిథులు అభినందించారు.

# ఎంపీ నామ మావయ్య సుబ్బారావు కన్నుమూత





- సుబ్బారావు పాడె మోసిన ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం /తల్లాడ జనవరి 29 (అక్షరంన్యూస్ ):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మావ య్య , ప్రముఖ సినీ హీరో తొట్టెంపూడి వేణు తండ్రి ప్రొఫెసర్ తొట్టెంపూడి వెంకట సుబ్బారావు ( 92 )సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని స్వగృహంలో కన్ను మూశారు. పార్థివ దేహాన్ని ఎంపీ నామ సందర్శించి, సంతాపం తెలిపి, నివాల ర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ , జూబ్లీహిల్స్ మహాప్రస్థానం లో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని, సుబ్బారావుకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. సుబ్బారావు పాడెను స్వయంగా మోసి, రుణం తీర్చుకున్నారు. అంత్యక్రియల్లో నామ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఎంపీ నామ ను , సినీ నటుడు వేణును కలిసి , తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.